316038

Reg. No. 1113. విడిపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 11-4-1944 No. 9

రుమేనియాలో రష్యన్ సేనల విజయం

200 జనపదములు సోవియట్ వశమైనవి

జస్సీ - పాస్కాని రైల్వేలో గండిపడింది

మాస్కో, ఏప్రెల్ 9:

జెకోస్లవాకియా సరిహద్దులలోకి మొట్ట మొదట వెళ్లింది స్టాలిన్ రష్యను (టాంక్) సైనికులు. 24 గంటలసేపు జర్మను ఎదురు దాడులను వారు నిరోధించారు. ఇంతలో అదనపు రష్యను బలములువచ్చి చేరుకున్నవి.

మంచుగడ్డ మయమైన కార్పేతియన్ శిఖరములలో జెకోస్లావాకియా యుద్ధం ఆరంభమైనది. జెకో సరిహద్దును మార్షల్ జుకోవ్ సైన్యం దాటిందనే వార్తను మాస్కోలో జనం నిరీక్షిస్తున్నారు.

మార్షల్ జుకోవ్, కోనీల్ సైన్యాలు సెరెత్ సమీపంలో కలుసుకొని జస్సీకి ఉత్తరాన ప్రుత్ నదినుండి కార్పేతియన్ శ్రేణివరకు వండెత్తి వస్తున్నవి. ఆప్రాంతంలోని జర్మనులను తుడిచిపెయవలెనని వాటిసంకల్పం.

పాలెస్టి చమురుగనులకు జర్మనుల సంరక్షణ

జర్మనులు పాలెస్టి చమురుగనులప్రాంతాన్ని తమవశంచేసుకుని సంరక్షిస్తున్నారని తెలియవచ్చింది. దక్షిణరష్యారంగపు జర్మనుయుద్ధకేంద్రం బుకారెస్టునగరానికి మార్చబడిందనికూడా వినికిడి.

రుమేనియాలో మార్షల్ కోనీల్ సైన్యాలు గట్టిగా దెబ్బతీస్తున్నవి. నానాటికి కోనీల్ సేనలు దూకుడులో తీవ్రతపెచ్చుచున్నది. జర్మనులు, రుమేనియనులు ఏ ఒక్క కత్యులోనూ కలియడానికి వీలు లేకుండా రష్యనుబలములు అన్నివైపులా శత్రువు పైదెబ్బకొడుతున్నవి. నదులమీదుగా దాటివెళ్లిపోబోయే జర్మను, రుమేనియను సైన్యములను రష్యను సైన్యాలు ధ్వంసంచేసినవి.

జస్సీ-పాస్కానీ రైల్వేలో గండిపడింది

రుమేనియాలో లాగ్రా, జాహర్నా ఇత్యాది 200 జనపదములను రష్యన్ సేనలు ఆక్రమించినవి.

జస్సీ-పాస్కాని రైల్వేలో రష్యన్ సేనలు గండికొట్టినవి.

ఒడెస్సాలో గోరిల్లా పోరు

ఒడెస్సా లోసోవియటు గోరిల్లా దళములు విధ్వంసక చర్యలు జయప్రదంగా కొనసాగిస్తున్నవి. గోరిల్లాల స్థావరాలని అనుమానించిన సారంగములలోకి జర్మనులు విషవాయు ప్రయోగం చేశారని తెలుస్తున్నది. శత్రువు పన్నుగడలన్నింటినీ ఎదుర్కొని గోరిల్లా దళములు పోరాడుక తప్పుతున్నవి.

ఒడెస్సా వెలుపల సాక్కులాలో చిక్కిపోయిన జర్మనుల నాశనం ఆసన్నమైనది.

ఒడెస్సారంగంలో అన్ని కత్యులలోనూ కలిసి 104 జర్మను టాంకులను, 71 విమానాలను రష్యనులు నాశనం జేశారు.

రుమేనియాలోకి ప్రవేశించే రష్యను సేనలకు నిరోధంలేదని, మీదు మిక్కిలి ప్రజలు రష్యనుసైనికులతో ఆలాంటిముగా వుంటున్నారనీ తెలుస్తున్నది

జిరోసేనానికి కొత్త ఉద్యోగం

లండను, ఏప్రిలు 9:

జిరోసేనాని ఫ్రెంచిసేనల ఇన్‌స్పెక్టరు జనరలుగా నియమింపబడినట్లు ఆబ్జర్వర్సులోని ఫ్రెంచి కార్యాలయం ప్రకటనను ఆలియర్సు రేడియో యీ దినం తెలిపెను.

ఫ్రెంచి జాతీయవిమోచన కమిటీ ఏకగ్రీవముగా యీ నియామకమును గావించినది. ఆ నియామకపత్రము పైని జనరలు డిగాల్ సంతకం చేసెను.

రాయిటరు విలేఖరి యీ అధికార ప్రకటనను బయటపెట్టూ జనరలు జిరోగారి ప్రత్యుత్తరం యింతవరకు తెలియలేదని పేలిపెను.

ఫ్రెంచిసేనల ఇన్‌స్పెక్టరు జనరలు హోదాను జనరలు జిరోగారు నిరాకరిస్తూ, ప్రత్యుత్తర మిచ్చారని సాధారణముగా వార్తలు బాగా తెలిసిన వర్గాలవారు ఇక్కడ నమ్మినట్లు ఈ రాత్రి తెలిసెను.



కోహిమాపై అధిక శత్రువొత్తిడి

మిత్రసేనలు టామూను ఖాళీ చేసినవి

జపాన్‌దాడులన్నింటినీ జయప్రదంగా మనసేనలు ప్రతిఘటిస్తున్నాయి

న్యూఢిల్లీ, ఏప్రిలు 9:—

అస్సాం సరిహద్దులలో సంరంభించుచున్న జపానుసేనలు టామూ పట్టణాన్ని ఆక్రమించినవి. కోహిమాపట్టాం మీద కూడా వారి వత్తిడి అధికమైంది. అని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

టిడ్డింబోవలెనే టామూపట్నం వద్ద గూడా బ్రిటిషు - ఇండియన్ సేనలు - ప్రమాదం లేకుండా తమ స్థావరాలను ఎంతవరకు సంరక్షించుకొనటం సాధ్యమో అంతవరకూ నిలచి రక్షించుకొని ఇంకా నిలచియుండటం సైనికవ్యూహ దృష్టిలో వివేకంగాదని తోచినమ్మట మాత్రమే ఆ పట్టణాన్ని వదలి, టామూ - ఇంఫాల్ రస్తామీద అదివరకే సిద్ధపరచియున్న దురేధ్యమను ప్రదేశాలకు ఉపసంహరించుకొన్నవి. ఈ సేనలిపుడు ఇంఫాల్‌కు తూర్పుగా 50 మైళ్లదూరంలో నిలచి, శత్రులనిక ఒక్క అడుగైనా ముందుకు రానీయకుండ జయప్రదంగా నిరోధిస్తున్నాయి.

ఇదే సమయాన జపానుసేనలు కోహిమామీద గూడ విజృంభించాయి. కొంతసేపటికనగా కోహిమాపట్టణపరిసరములలోనికి గూడ ప్రవేశించగలిగాయి. అయితే శత్రువు లచట నిల్చద్రొక్కుకొనక పూర్వమే మన సేనలు తీవ్రమగు తిరుగుదాడుల సాగించి, వారిని వెనుకకు తరిమివేశాయి. ఉభయపక్షాలకూ ఇంకా పోరు సాగుతున్నది. ఈ పోరాటంలో శత్రుల సంకావేనుకకు కొట్టుచున్నారు.

కోహిమావంటిదే ఇంఫాల్‌కూడా. ఈ పట్టణాలను ఆక్రమించుకోడంలో ఒక్కొక్కరోజు ఆలస్యం జరిగినకొద్దీ, జపానుసేనలకు గల అవకాశాలు క్రమక్రమంగా క్షీణించిపోతున్నాయి ఇంఫాల్-ఉక్రుల్, ఇంఫాల్ - టామూరస్తాలు మనచేతులలో నిలచియున్నంతవరకూ, శత్రువు తన సాయుధ మోటారు శకటములతో గూడిన సేనలను ఆయుధ యంత్రసామగ్రిని యుద్ధరంగానికి తెచ్చుకోజాలడు.

అస్సాంరంగం అంతటికి ఇంఫాల్ పట్నం- యుద్ధవ్యూహదృష్టిలో అత్యంత ప్రాముఖ్యమైనది. అయినప్పటికి దాన్ని స్వాధీనం చేసుకోడానికిగాను, శత్రువులు పట్నంపై ఇంకా ముట్టడి సాగించడానికి ప్రయత్నించకపోవుట చాల విచిత్రంగా వుంది.



జపానుసేన తమ ఆయుధ సామగ్రిని ఆహారపదార్థాలను చేరవేసుకోడానికి కొండలమీదనుండి అరణ్యాలలోనూ గల కాలిబాటలనే, ఇరుకుత్రోవలనే ఇంకా ఉపయోగించుకుంటున్నది. అందువల్ల విరివిగ సస్యలను తెచ్చుకోడానికి వీలులేకుండా వుంది. కొలది రోజులలో తొలకరించి వర్షాలు ప్రారంభమైతే ఈ రస్తాలన్నీ చెడిపోయి, సస్యలు తెచ్చుకోడానికి పుడుగల స్వల్పావకాశాలు గూడా అదృశ్యమై చాల చిక్కుపడవలసి వస్తుంది.

నేడు వచ్చిన వార్తలవలన, ప్రతిరంగంలోనూగూడ ఇపుడు మనదే పైచేయిగా నున్నట్టు తెలుస్తున్నది.

ఇంఫాల్‌కు 8 మైళ్లు ఉత్తరంగా శత్రుసేన

మైదానంలోకి వస్తే హతమార్చడానికి మిత్రసేనలు కాచుకొని ఉన్నాయి

ఇంఫాల్‌రంగం, ఏప్రెల్ 8:

"జపానుసేనలు, ఇంఫాల్‌కు ఉత్తరాన, ఈశాన్య భాగాన, ఎనిమిదిమైళ్ల దూరంలోనికి చేరుకున్నాయి దక్షిణాన, ఆగ్నేయభాగానా నలుబదిమైళ్లలోపునకు వచ్చాయి. అయితే ఇంఫాల్ పట్టణం, పెద్ద మిత్ర సైనిక కేంద్రం. బర్మాపై దండయాత్రను సాగించుటకు దినినే ప్రధాన కేంద్రంగా మిత్రనాయకు లుద్దేశించినట్టి పరిచారు. ఇంఫాలు పట్నం వున్న మైదానం విస్తీర్ణం 700 చ. మై. శత్రువు ఈవైపు నుండి ఈ మైదానంలోనికి అడుగుపెట్టినా వెంటనే పైబడి నిర్మూలించడానికి ఇంఫాల్‌నందలి మిత్రబలాలు ఆతురతతో కాచుకు కూర్చున్నవి." అని అసోసియేటెడు ప్రెస్సు విలేఖరి డి. ఆర్. మన్ కేకరుగారు వ్రాస్తున్నారు.

ఇంఫాల్, మణిపురసంస్థానానికి రాజధాని. మొదట దక్షిణాన్నుంచి, తరువాత నైరుతిదిశనుండి, ఇపుడు ఉత్తరమునుండి, ఈశాన్య దిశనుండి - మూడువారాలుగా, శత్రు ఉపద్రవం ఇంఫాలు పట్టణాన్ని సమీపిస్తున్నది. అయినా, దీనివలన మణిపురవాసుల ధైర్యస్థైర్యాలు ఏమాత్రం చెక్కు చెదరలేదు. వీనన్నిటినీ దులిపివేసుకొని, యథాపూర్వంగా తమపనులను తాము చూచుకుంటున్నారు. రెండు వత్సరాలుగా శత్రుదాడులకలవాటుపడి వుండటంవలన వారి కీయుద్ధ చర్యలన్నీ పరిపాటి అయిపోయినవి.

పల్లెటూరి ప్రజల స్థితి

ఈ యుద్ధ సంఘటనలు కల్గించిన మార్పు ఒక్కటిమాత్రమే కనుపిస్తున్నది. పరిసరగ్రామాలనుండి ప్రజలు విశేషంగా తర్లివచ్చుచుండటంవలన ఇంఫాలుపట్టణం క్రిక్కిరిసి పోతున్నది. ఆ గ్రామాలలో యుద్ధచర్యలవలనగా, సూర్యాస్తమయము నుండి సూర్యోదయంవరకు ఇంటినుండి వెలుపలకు రారాదను ఉత్తరువులనను గ్రామాలలో ప్రజల జీవితం కష్టమైనది. అందుచే వారిలో చాలమంది ఇంఫాల్‌కు వచ్చి చేరుకుంటున్నారు.

ఇంఫాల్‌పట్నంలో పెద్దబజారుచేరు 'గోల్డెన్ మార్కెట్టు' అదియథాపూర్వంగా సరకుల కొనటకు విక్రయించుకొనటకు చేరిన ప్రజలతో కిక్కిరిసి వుంటున్నది. ప్రజలుకూడచేరి నేదదేరి పెదవులతో చక్కని పొగచుట్టల పీల్చుచు కొందరును, మదిరాపాత్రల మెల్ల మెల్లగ నాస్వాదించుచు మరికొందరును సాధనిక రాజకీయములను, యుద్ధసంఘటనలను ఉత్సాహోద్రేకములతో చర్చించుకుంటూ వుంటారు.

గత రెండు సంవత్సరాలలోను అనేక విమానదాడులను యుద్ధచర్యలను చూచి వుండటంవలన, మణిపురవాసులెవరికీ నేటి కొత్తపరిస్థితులు ఏమాత్రం బెదరుగల్గించటంలేదు. మణిపురవాసులు సూర్యోదయముతోలేచి, పొలములలో తమపనులు చూచుకుంటూ వుంటారు. సూర్యాస్తమయమునకు సుఖంగా తమ యిండ్లకు చేరుకుంటారు. ఈ లోపున విమానాలు దాడివస్తే ఏమాత్రం తొట్రుపాటులేకుండా విమానదాడిరక్షణగుహలను చేరుకుంటారు. తమ సాంఘిక జీవనానికీ మామూలువృత్తి వ్యాపారాదులకు కొంతభంగం కలిగినా మణిపురవాస్తవ్యులెవరూ ఏమాత్రం దిగులు చెందటంలేదు.

ప్రజల కృతనిశ్చయం

"ఈ ఆపత్సమయంలో నేను నా ప్రజలను వదలజాలను. ఏమైనా సరే తుదివరకూ వారి ప్రక్కనే బాసటగా నిలచియుండటం నాధర్మం." ఇది మణిపురసంస్థానాధీశుడు నాతో నుడివినవాక్యం. మణిపుర ప్రజలు, సంస్థానాధీశుడూ ఏకగ్రీవంగా, ఏక హృదయంతో-జపానుల నిరోధించి భారతదేశాన్ని రక్షించుటకట్టి కృతనిశ్చయంతో నుండేరో దీనివలన వెల్లడియగుతుంది.

ఆహారపదార్థాల కరవు

మణిపురవాసుల కృతనిశ్చయాన్ని పూర్తిగా తెలియవలెనంటే యీ క్రింది విషయాలను మనం జ్ఞప్తియుంచుకోవాలి. 1941 లో సంస్థానంలో పంటలు చెడిపోయినవి. పంటసరకు మరుసంవత్సరానికి ఏమాత్రం చాలదని అపుడే అనుకున్నారు. ఇంతలో బర్మానుండి బయలుదేరిన కొందరీశీకులకు తిండిపెట్టి అతిథిసత్కారాలు గావించవలసిన తాకిడియంతా మణిపుర సంస్థానాధీశులే భరింపవలసివచ్చింది. దానితో వారి ఆరహాపదార్థాల నిలువలు మరింత సన్నగిల్లినవి. అటుతర్వాత రెండు సంవత్సరాలలోగూడ పంటలస్థితి ఏమాత్రము మెరుగు కనుపించలేదు. 1941 సంవత్సరంలాగే ఇవిగూడ నిరుత్సాహకరంగానే వున్నాయి. కరవులో అధికమాస మనినట్లు దీనితోడు పశువులకు జాడ్యములు వ్యాపించి షుమారు 80 వేల పశువులను మృత్యుదేవత తనపాట్టనుపెట్టు

2వ పేజీ చూడుడు

ఏడుకొండలవాడు నేడు సర్వజనసులభుడైనాడు

కొత్తమోటారు రోడ్డు ప్రారంభోత్సవం

తిరుపతి దేవస్థానం కమిటీవారి ఘనకార్యాల పర్యాలోకన

(మా ప్రత్యేకవిలేఖరి)

తిరుపతి, ఏప్రెల్ 10:

కాలినడకనుగానీ, డోలీపైగానీ ఏడుకొండలు ఎక్కితేనేగాని దర్శనమియ్యని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీతిరుపతి వేంకటేశ్వరస్వామి తన కొండపైకి మోటారు రోడ్డు వేయించుకొని నేటినుంచీ, సర్వజనసులభుడైనాడు. మద్రాసుగవర్నరుగారు నేడు రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. ఏడుకొండలు 5½ మైళ్లదూరం అధిరోహించేటప్పటికి ఇదివరకు మామూలుగా రెండు మూడు గంటలకు తక్కువ పట్టేదికాదు ఇప్పుడీ 11½ మైళ్ల మోటారురోడ్డు వెయ్యటంచేత ముప్పావుగంటలో కొండపైకి వెళ్లవచ్చు. యాత్రికులందరి సౌకర్యార్థం త్వరలోనే ఈరోడ్డుపైన బస్సు సర్వీసు వేయటానికి దేవస్థానం కమిటీవారు సంకల్పిస్తున్నారు.

తిరుమలకొండ దిగువభాగంలో వేయబడిన ప్రత్యేక పెండాలుకు గవర్నరు దంపతులు 9-50 గంటలకు విచ్చేశారు.

గవర్నరుదంపతులను పుష్పమాలాలంకృతులను చేసినతరువాత, జిల్లా అధికారులు దేవస్థానం కమిటీ సభ్యులు, కమిషనరు ప్రభృతులు గవర్నరుగారికి పరిచయం చేయబడినారు. కమిటీ అధ్యక్షులు గవర్నరుగారికి స్వాగతపత్రం సమర్పించిన పిమ్మట గవర్నరుగారు సముచితంగా ప్రత్యుత్తరించారు.

సన్మానపత్రం

తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీవారు గవర్నరుగారికి సమర్పించిన సన్మాన పత్రంలో దేవస్థాన పరిపాలనా వ్యవహారాలను సమీక్షించేసి, దేవస్థానం కమిటీ యాజమాన్యంక్రిందికి వచ్చిన తరువాత దేవస్థాన పరిపాలనలో ఏ మేమి ప్రధాన సంస్కరణలు చేయబడినవో వివరించారు. యాత్రికుల సౌకర్యార్థం తిరుపతిలోను, తిరుమల (దిగువ తిరుపతి) లోనూ 3 లక్షల రూ వెచ్చించి వసతిగృహాలు కొత్తగా నిర్మించబడినవి. సహకార సంఘంద్వారా దేవస్థానానికి సరఫరాలు జరుగుతున్నవి. దేవస్థానంకింద పని చేసే 400 మంది పెద్ద పుర్యోగులకు, 600 మంది చిన్న వుద్యోగులకు ప్రభుత్వోద్యోగులకు మాదిరిగానే జీతబత్తెములు వగైరా ఏర్పాటు చేయబడినవి. కొత్త ఇరిగేషను ప్రాజెక్టులు అమలులో వున్నవి. చంద్రగిరి, రేణిగుంటలకు మధ్యనున్న గ్రామాదుల భూములకు పెట్టూరుప్రాజెక్టునుంచి విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నది. కాళహస్తికి కూడా ఈ విద్యుచ్ఛక్తిని సప్లయిచేయటానికి కమిటీవారు సంకల్పించారు. ప్రాచ్యభాషలలో పరిశోధనకుగాను సంవత్సరానికి రు 35,000 ల ఖర్చుతో శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యకళాశాల, గ్రంథాలయాలు నిర్వహించబడుతున్నవి. ఇదివరకు తిరుపతికొండదారిపొడుగునా కనిపించే కుష్టుకుంటి గుడ్డి వగైరా తిరిపెగాండ్లకుగాను ఏడాదికి రు. 12,000 ల ఖర్చుతో ఒక శరణాలయం నడపబడుతున్నది. 1½ లక్ష రూపాయలతో స్వామివారికి వెండిరథం తయారుచేయబడింది. 2½ లక్షలకు రత్నకిరీటం తయారుచేయబడ్డది. ఇదిగాక, ప్రస్తుతం తిరుపతిలో నిర్వహించబడుతూ వుండే హైస్కూలును గ్రేడు కళాశాలగా మార్చటానికి కమిటీవారు సంకల్పిస్తున్నారు. ప్రయాణికులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు చేయటానికూడా

కమిటీవారు దృష్టిసారిస్తున్నారు. ఈ పైవన్నీ కమిటీవారు చేసిన, చేయతలపెట్టిన కొన్ని ప్రధాన సంస్కరణలు.

కొండమీదకి రోడ్డు

ప్రస్తుతం తిరుపతికొండపైకి పోవాలంటే, ఏడుకొండలు, 5½ మైళ్ల దూరం, కాలినడకను ఎక్కి, దిగి పోయి రావలసి వున్నది. లేదా చంద్రగిరివైపుగా రెండు మైళ్ళచుక్కలు చూస్తూ నిటారుగా పైకెక్కాలి. ఈపర్వతారోహణంకష్టసాధ్యం. దుర్బలులు, రోగగ్రస్తులు, ముసలులు, కొండ యెక్కటం అభ్యాసంలేనివాళ్ళు వగైరాను డోలీలల్లో మోసుకపోతూ వుంటారు. ఇదిగాక, దేవస్థానానికి కావలసిన సప్లయిలు యావత్తూ

2 పేజీ చూడుడు

శత్రు యూ-బోట్ల పీడ

ప్రమతత్త కూడదు

చర్చిల్ రూజ్‌వెల్టు హెచ్చరిక

లండను, ఏప్రెలు 9:

జర్మన్ యూ-బోట్లబలం ఇంకా చాలా వున్నదనీ, గట్టిప్రయత్నాలు చేసి మిత్రనౌకా, వైమానికబలములు దానిని రూపుమాపవలెననీ ప్రెసిడెంటు రూజ్‌వెల్టు, బ్రిటిషుప్రధాని చర్చిల్‌గారలు నేడొక సంయుక్తప్రకటనలో హెచ్చరికచేశారి.

జర్మన్ యూ-బోట్ల చర్యలను, వాటిని మిత్రబలములు ఢీకొన్నరీతిని వారిట్లు వివరించిరి: "ఉత్తరమార్గాన రష్యాకు జరిగే సప్లయిలను ఆటంకపరచడానికి శత్రు యూ-బోట్లువిశ్రమప్రయత్నములు చేసినవి. అతిదూరాన సముద్రగర్భంలో మిత్రవాణిజ్యశాఖలు శత్రు యూ-బోట్ల చర్యలవల్ల నష్టమైపోయినవి. ఫిబ్రవరి మాసంలో కంటె మార్చిలో మిత్రనౌకానష్టం అధికమైనప్పటికీ, శత్రు యూ-బోట్ల ముంపు యథాప్రకారంగా వుంటున్నందువల్ల ఫికర్ లేదు.

"బారెంట్సు సముద్రంలో హిందూ మహాసముద్రంలోనరయ యూ-బోట్లను మిత్రబలములు తరిమి ముంచివేస్తున్నవి."

ఒంగోలు పశుప్రదర్శనము

శ్రీ కొంతి వెంకటరామమూర్తిగారి ప్రారంభోపన్యాసము

ఒంగోలు, ఏప్రిలు 10:

అఖిలభారత పశుప్రదర్శన ప్రారంభోత్సవం నేడిచట శ్రీ కొంతి రామమూర్తిగారి చే జరుపబడెను. శ్రీ వెజ్జాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించినారు.

ప్రారంభోపన్యాసము

1918 సంవత్సరములో నేను వంగోలు సబ్‌కలెక్టరుగా నున్నప్పుడు, అప్పటి వార్షిక పశుప్రదర్శనములు ఆపివేయుటకు, కొంతమటుకు నేను కూడా కారకుడనై యుండుటవలన, యేటేటా ప్రదర్శన పునరోద్ధరణోద్యమములో కూడా పాల్గొనుట నా విధియని తలంచుటయే అంగుళ ముఖ్య కారణమైనప్పటికి, వంగోలు జాతి పశువులయొక్క పోషణాభివృద్ధులకు, ప్రభుత్వమువారు సంకల్పించిన కార్యక్రమములో తమయొక్క సహకారము అమూల్యమని నేను భావించుట గూడా కొంత సహాయపడినది.

నేటి యుద్ధపరిస్థితుల వల్ల, "వంగోలు పశువులజాతి"ని వృద్ధిచేయవలసిన అవసరము బలగత్తరమగుచున్నది. మన చెన్నపురి రాజధానికి, మైసూరు పరిసరప్రాంతములలో నున్న జిల్లాలయొక్క పుపయోగార్థము షుమారు వకలక్ష "హాల్లీకర్" జాతి ఎద్దులను దిగుమతిచేయవలసి వచ్చుచున్నది. ఈ యుద్ధ సమయములో, మైసూరు రాజ్యమువారు అట్టి యెగుమతిని ఇకమీదట సాగనిచ్చుటకు వీలులేని పరిస్థితులు యేర్పడినవి. యుద్ధమునకు పూర్వము అమలులోయున్న ధరలనుపట్టి చూచినప్పటికి ఈ యెగుమతి కొరకు ప్రతిసంవత్సరము ఒకటి, రెండు కోట్లుద్రవ్యము మైసూరు రాజ్యమునకు యీ కారణమువలన చేరుచుండెడిది. మదరాసు రాష్ట్రములో మనకుగల అనకూలసైసర్గిక పరిస్థితులనుబట్టియు చేరుపొందిన పశుజాతుల సంపదనుబట్టియు, చక్కని అనభవముగల పశుపోషక సమూహమునుబట్టియు, మన రాష్ట్రమునకు వలయు పశుసంపదను, మన రాష్ట్రములోనే వుత్పత్తి చేసుకొనలేక పోవుటకు కించిత్ కారణముకూడా లేదని నేను నెప్పుపూహించుచున్నాను. మరియు- నేటి యుద్ధసమయములో మనసైన్యములయొక్క ఆహారనిమిత్తము చాలాపశువులను వ్యయపరచవలసివచ్చుచున్నది. కడలిలో మేలన్నట్లు- యిందువలననూడా మనరాష్ట్ర పశుసంపదను కొంత విశిష్ట ప్రయోజనము లేకపోలేదు. ఆర్థిక శాస్త్రజ్ఞుల లెక్కలప్రకారం- ప్రపంచములో నున్న దేశములన్నిటిలోకంటె- దేశపు జనసంఖ్యలోని సగటున వక్కొక్క మనిషికి వచ్చు వంతునబట్టి చూచినన- దేశములో సాగుబడిలోనున్న మొత్తపు భూమిలో సగటున వక్కొక్క యకరమునకు వచ్చు వంతునుబట్టి చూచినను, మనహిందూదేశముయొక్క మొత్తపు పశుసంఖ్య మించియున్నదని తెలియుచున్నది. మనదేశములోని జనసంఖ్యయొక్క అతివృద్ధివలన, దేశములో వుత్పత్తి అగుచున్నట్టియు, కాదగినట్టియు మొత్తపు ఆహార పదార్థముల సప్లయికి కలుగుచున్న ఒత్తిడి తీవ్రమగుచున్నట్లుగానే, దేశములోని పశుసంఖ్యయొక్క అతివృద్ధివలనగూడా దేశములో వుత్పత్తి అగుచున్నట్టియు, కాదగినట్టియు, మొత్తపు పశువుల మేత సప్లయికిగూడ వత్తిడి నానాటికిని తీవ్రమగుచున్నట్లు తేలుచున్నది. "యూజనిక్స్" (సౌష్టవముగల సంతతిని తయారుచేయు పద్ధతులను అన్వే

(2-వ పేజీ చూడుడు)



సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మదరాసు

చెంగల్పట్టు, ఉత్తరార్కాటు, దక్షిణార్కాటు, చిత్తూరు, గుంటూరు, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణము, గంజాంజిల్లాలున్న మద్రాసు సిటీతోసహా, రైల్వేరవాణా సౌకర్యములున్న పైజిల్లాలలోని అన్నిస్టేషనులన్నూ చేరిన యేరియాలో ఏ. సి. సి. మరియు దాల్మియా సిమెంటులకు డిస్ట్రిబ్యూటరులమైన మేము, సిమెంటుయొక్క టోకు, చిల్లర ధరలు దిగువ తెలియపరచుచున్నాము.

సమీపమునగల స్టేషనునుండి చేరవలసిన స్టేషనుకు పూర్తిగా నులలో ఎస్. ఓ. ఆర్. గా టన్ను 1-కి రు. 70.

చిల్లరవారలకు స్టాకిస్టుల గిడ్డంగులవద్ద తెలివరియిచ్చు యేర్పాటుతో:

టన్ను 1-కి రు 72/8/- మించకుండ రు. 82/8/- వరకుగాని లేదా, స్థానికపరిస్థితులను నుసరించి బస్తా 1-కి రు 3-10 లు మించకుండ రు 4/2/- ల వరకున్నూ.

ప్రభుత్వపట్టాలవద్ద సరియైన చిల్లరధరలు, లోకల్ స్టాకిస్టువద్దనుండిగాని, మద్రాసు 199 హారిస్‌రోడ్డులోని మాకడ్డనుండిగాని తెలిసికొనవచ్చును.

నోటీసు

మదరాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 115 ఆఫ్ 1944

వాదులు:-ది ఫైర్ ఇన్ షూరెన్స్ అంక్ జనరల్ మార్కెటింగ్ సర్వీస్ లిమిటెడ్.

ప్రతివాది:-యం. నరసింగరావు నాయుడు.

ఇందుమూలమున తెలియజేయునదేమనగా రు 808-12-0 మరియు దీనికు ఖర్చులు రాబట్టుకొనుటకుగాను వాదులు ప్రతివాది పై దావా దాఖలుచేసి యుండిరి. సదరు దావా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో 19-4-1944 తేది ఉదయము 11 గంటలకు కడపటి పరిష్కారమునకు వాయిదా వేయబడినది. ప్రతివాది కోర్టుకు హాజరు కానిచో పరోక్షమువనే తీర్పు చెప్పబడును.

(సం॥) ROW & REDDY,
వాదులతరఫు అడ్వకేట్లు.

యోగి దర్శనము

ఈ ప్రకటనదారులు సుప్రసిద్ధ యోగీశ్వరుని గాని, ఫకీరును గాని కలుసుకొనగోరుచున్నారు. అట్టి ఎడ్రసు తెలిసినవారికి కృతజ్ఞులుగా నుందురు. దయచేసి ఇంగ్లీషులో జాబు వ్రాయుడు.

Box No. 451
C/o Andhra Patrika, Madras.

రిపర్టోరియల్ షీట్ (ఆంగ్లము)
వెల రు. 0-4-0.

హోలో మెయోపతి వైద్యశాస్త్రము
తెలుగున తేటతెల్లముగ వ్రాయబడినది.
వెల రు. 1-0-0.

సూక్ష్మలర్ సూక్ష్మవైద్యము
1-వ భాగము పంద్రెండు లవణములతో అన్ని వ్యాధులకును చికిత్సచేయవచ్చును. వెల రు 1/-
రచయిత:-మల్యాల శ్రీ మాధవరావుగారు, బి.ఏ., మూర్ఛాపస్మార సంబంధములగు వ్యాధులకు అద్భుతకరమగు చికిత్స.

హోలో మెయోపతి మెడికల్ హాల్,
పిఠాపురము. (తూర్పుగోదావరి)

కుష్ఠు, బొల్లి వైగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

"పి ఎస్ జి"



చెఱకు మిల్లును
అమర్చుకొని
... చెఱకుగడలనుండి రసము నంతయు పిండుకొనుడ
'పిఎస్జి' చెఱకుమిల్లులు దృఢముగ నిర్మింపబడినవి. బాగా పనిచేయును
పశువులతో గాని బెల్టుతో గాని పనిచేయించవచ్చును.
వివరములకు:
పి.ఎస్.జి.సి.ఐ. ఇన్‌స్టిట్యూట్,
కోయంబత్తూరు.

పాలసుగంధితైలం
సర్వమేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం
20 తు॥ దబ్బి రు. 1-12-0 వి పి. రు. 0-9-0
పి. శ్రీ ఎ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సదనం. పెరిచేపి, నెల్లూరుజిల్లా.
కుంగాను ప్రాంతం—7, సీనుమెంబరు థి, బాల్టిమోర్, సెలెక్టు టాకీస్ ఎదురుగ.

శ్రీమద్భగవద్గీత
కడ్డరుతైనను వెల రూ. 2-0-0
ప్యాకింగు పోస్టేజీతో రు 2-8-0
ఆంధ్రపత్రిక, మద్రాస్.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర బ॥ తృతీయ 1944 సం॥ ఏప్రిల్ 11 మంగళవారం
మం॥ తృ రా 1-5 శ రా 10-4 వర్జ్యం రా 2-27 మొ 4 5 కు.
బు॥ చవితి ఏప్రిల్ 12 బుధవారం
బు॥ చ రా 12-48 అసు రా 10-49 వర్జ్యం రా 4-23 మొ 5-59 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ చైత్ర బ॥ తృతీయ
మంగళవారము

డిటిన్యూలు

వినోబాభావే మొదలయిన వారు వేలూరు జైలునుండి తమ రాష్ట్రమునకు మార్చబడిరనియు. ప్రై. వార్తను బట్టి, ఇక్కడనున్న ఆ రాష్ట్ర నిర్బంధితులలో ఎక్కువమంది తిరిగి తమ స్వస్థానమునకు తీసికొని పోబడిరని ఊహించవచ్చును. మధ్యరాష్ట్రమునందున్న ఈ రాష్ట్రనిర్బంధితుల కొంతమందిని, ఆ మధ్య ఇక్కడికి మార్చిరి. ఇంకనూ అనేకమంది ఆ రాష్ట్రమునందున్నారు. మరి వారి నిక్కడికి త్వరలో రప్పించ మద్రాసు ప్రభుత్వము నిర్ణయించెదరో లేదో తెలియదు. అసలు నేర నిర్ణయమనునది లేక అసందిగ్ధముగా నిర్బంధములో ఉంచటమే న్యాయపరిపాలనా నిర్వహణకు విరుద్ధము. అందులో పరాయి ప్రదేశమునం దుంచుట మరీ అసమంజసము. ఇది ఒక విధముగా దేశాంతరవాసశిక్షతో సరిసమానమే. పరాయి ప్రదేశ వాతావరణమే గాక, అక్కడి భోజన పద్ధతులు కూడ సరిపడక నిర్బంధితుల ఆరోగ్యమునకు భంగము కలుగునని చెప్పనవసరములేదు. అసలు ఇతర రాష్ట్ర ప్రభుత్వములు కొన్ని డిటిన్యూలనేకమందిని ఎప్పుడోవదలియుండిరి. ముఖ్యముగా సంయుక్తరాష్ట్రములో పెద్దనాయకులనే వదలివేసిరి. ఈ రాష్ట్ర ప్రభుత్వమువారు ఆ విధమైన పద్ధతి నవలంబించక పోవుటయేగాక మీదు మిక్కిలి డిటిన్యూలను పరరాష్ట్రమునందుంచుటలో వీరి వైఖరి గ్రాహ్యమవుటలేదు. నిర్బంధితుల కుటుంబములో అవాంతరములేవైనా సంభవించినపుడుగాని, మరే ఇతర కారణమునను పురస్కరించుకొని గాని పెరోలు ఇచ్చుచున్నపుడు వీరి నింకను రాష్ట్రేతర కారాగృహములలో ఉంచుటయందు అర్థము లేదు.

పెరోలు విషయమున ఒక సంగతి చెప్పవలసియున్నది. ఇది వరలో పెరోలుమీద వదలిన వారికి ప్రభుత్వము ఒకవైపు దారి ఖర్చు ఇచ్చేవారనీ, ఇపుడు ఆ పద్ధతి నిలిపివేయబడినదనీ తెలియవచ్చినది. పూర్వపద్ధతిని ఏ కారణముల ననుసరించి విరమించిరో తెలియదు. న్యాయస్థానములో విచారణ నేరనిర్ణయమనునది జరుగక కేవలము అనుమానముమీదనే నిర్బంధమునందున్న వారికి అన్ని సదుపాయములు ఏర్పాటుచేయుట ప్రభుత్వమువారి విధి అయియున్నది. అక్షయముగా ఆర్డినెన్సు ప్రవాహమున్నపుడు ప్రభుత్వచర్య ప్రతిఒక్కటీకూడ చట్టబద్ధమవుటకు అవకాశమున్నది. కాని ఒక నిర్ణీత నేరమునకు శిక్షింపబడనపుడు, ఆ యా నిర్బంధితుల ప్రయాణఖర్చులేగాక, వారి కుటుంబ జీవితావసర ఖర్చులు గూడ ఏర్పాటుచేయుట ప్రభుత్వ ధర్మమైయున్నది. తాము ఏకారణముచేత నిర్బంధమునందుంచబడినది కారణములు తెలుపుచూ చార్జిషీటులను డిటెన్యూలకిచ్చి వారిచ్చిన సమాధానములబట్టి విడుదలచేయవలసినది లేనిది ప్రభుత్వమువారు నిర్ణయించుచున్నారు. దీనికిబదులు బహిరంగముగా న్యాయస్థానములందే విచారణ జరుపవచ్చునుగదా? అపుడు డిటిన్యూలు కూడ సక్రమమైన డిఫెన్సువాదన పెట్టుకొనుటకు కూడ అవకాశమేర్పడును. న్యాయముగ నేరమును విచారించుట ప్రభుత్వ ఉద్దేశమైన న్యాయస్థాన విచారణకు భయపడ నవసరములేదు. ప్రస్తుత పద్ధతి 'ముసుగులో గుద్దులాట' వంటిదనీ, ప్రజలు నిరసించుటకు అవకాశముండదు.



తిరుపతి కొండలమీదికి కొత్తగా వేయబడిన మోటారురోడ్డు, ఇది అలివిరివద్దనున్న మెట్లదారిదగ్గరనే ప్రారంభమై, పడమటివైపున చెట్లపుట్లగుండా 14 మైళ్ళ దూరము అవలనుపోయి కొండమీదికి వెళ్లుచున్నది.

రోడ్డు ప్రారంభోత్సవం

అనేకవ్యయప్రయాసలతో కూలీల తలపైని కొండమీదికి మోయించుకపోవలసి వుంటుంది. అందుచేత దేవస్థానం కమిటీ ఏర్పడకపూర్వం, నించికూడా ఇంతకంటె సులభమైన మార్గమేదైనా ఏర్పాటుచేసే ఆలోచన వుంటూ వచ్చింది. మోటారులు పోగల రస్తాగాని, రైలుమార్గంగాని కొండపైకారకు నిర్మించవలెనని తలపెట్టబడింది గాని, ఎందుచేతనైతేనేం ఇదేదీ సాధ్యం కాలేదు. 1940 లోనే తిరుపతినుంచి తిరుమలకు రోడ్డుస్టీమరులు అంచనాలు దేవస్థానం స్పెషలు ఇంజనీయరు రా. బ. ఏ నాగేశ్వరయ్యరు గా 8 ద్వారా పూర్తి అయినవి. ఈ రోడ్డు నిర్మాణానికి 6 లక్షలు ఖర్చు చేయబడింది. రోడ్డు ప్రారంభమైన ప్రదేశంనుండి తిరుమల కొండ 2600 అడుగుల ఎత్తున వున్నది. ఈ ప్రదేశం నుంచి తిరుమల దేవస్థానం వరకు 11½ మైళ్ల పొడవున రోడ్డు నిర్మించబడింది. అక్కడక్కడ కొన్నియిరుకు ప్రదేశాలలో తప్ప తక్కిన భాగం యావత్తూ ఈ రస్తా వెడల్పు 27 అడుగులు. దేశంలో అన్నిభాగాలనుంచీ, సంవత్సరంపొడుగునూ యాత్రికులు యథేచ్ఛగా వచ్చి జేవుణ్ణి సేవించిపోయేందుకు ఈ రస్తా ఉపకరించగలదు.

కమీషనర్ శ్రీహరిరావు నాయుడుగారు

బస్సు సర్వీసు

ప్రస్తుతం ఈ రోడ్డుపైన బస్సుసర్వీసును వేయటానికి కమిటీవారు తద్దేశిస్తున్నారు. శీఘ్రకాలంలో కొండపైకి వెళ్లి, తిరిగి రావటానికిన్నీ దేవుడికి వెళ్లించే ముడుపులకు కాస్తా ఇతరత్రా స్వాహాచేసే దళారీ గాండ్లజారి తప్పించటానికిన్నీ, ఈ రోడ్డును స్వయంపోషకంగా చేయటానికిన్నీ ఈ బస్సుసర్వీసు ఉపకరిస్తుంది" ఈ బస్సు సర్వీసును ప్రారంభించేందుకు సౌకర్యాలు కలగజేయవలసిందని గవర్నరుగారిని కమిటీవారు కోరారు.

అనంతరం గవర్నరుగారు రోడ్డుకు ప్రారంభోత్సవం చేసి, మోటారులో కొండమీదికి దంపతీ సమేతంగా ప్రయాణం చేశారు.

గవర్నరు ప్రారంభోపన్యాసం

తిరుపతి కొండపైకి రోడ్డుకు తెరచూ మద్రాసుగవర్నర్ సర్ ఆర్థర్ హోప్ గారిల్లా చెప్పారు:—ఈ సంగతి నాకు మొదట తెలిపినప్పుడు ప్రభుత్వంవారు ఇందుకు తగిన సహాయాన్నంతా చెయ్యాలని నేను అనుకున్నాను. భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచీ ప్రతిరోజూ వేనకువేలు ఈ పవిత్రక్షేత్రానికి వస్తూవుంటారు, అట్లాంటి ఈ క్షేత్రానికి ఆధునికమైన రహదారిసౌకర్యాలన్నీ వుండితీరాలి అయితే యుద్ధకాలంలో చాల సంగతులుసాధ్యపడకపోవచ్చు. ఇది సాధ్యపడటం, ఈ రోడ్డును తెరచేభాగ్యం నాకు అబ్బటం నాకు చాలా సంతోషంగా వుంది. దేవస్థానం సంఘాధ్యక్షులు చాలా ప్రోత్సాహకరమైన విషయాలు సెలవిచ్చారు సంఘంవారు పరిచయ్యటం మొదలుపెట్టాక ఎన్నో ప్రయోజనకరమైన కార్యాలు సాధింపబడినవని తెలిపారు. ఇప్పుడు యుద్ధపరిధికి యిచ్చిన విరాళం ఇతః పూర్వం యుద్ధబుణ పత్రాల్లో చెల్లించిన మొత్తాలకూ చాలా కృతజ్ఞుడను. సస్యాభివృద్ధికీ, యుద్ధవిజయ సమాప్తికి మీరుచేస్తున్న సహాయం ప్రశంసనీయం.

ఇక బస్సు సర్వీసులవిషయమై తగిన ఆపరేటర్లూ బస్సులు లభించినట్లయితే మీ కోర్కె త్వరలోనే సఫలం గావటానికేమీ ఆటంకం వుండదు. యుద్ధం ముగిసేదాకా తగినన్నికార్లు దొరకవేమోననీ ఇప్పుడు యుద్ధంవల్ల టైర్లు పెట్రోలు కొరత అవటంవల్లా పెట్రోలు కొరత అవటం లేగినన్ని మోటార్లు ఇక్కడ లభ్యంకానందుకు నేను విచారిస్తున్నాను యుద్ధం అయిపోయాక తగినన్ని బస్సులు లభించి యాత్రికుల కష్టాలు గట్టెక్కి వారి మనోరథాలు ఈడేరగలవని ఆశిస్తున్నాను.

గవర్నరుకు గుడిమర్యాదలు

ఎనుపతిరుపతికి చేరుకున్న తరువాత మండపంవద్ద గవర్నరుగారికి గుడిమర్యాదలు చేశారు. పెద్ద దియ్యంగారు, మైసూరు సత్రం పేష్కారుగార్లను గవర్నరుకు పరిచయంచేశారు. మైసూరు పేష్కారుగారు గవర్నర్ గారినీ, కమిషనరు శ్రీహరిరావునాయుడుగారి మరుమరాలు చిరంజీవి భారతి గవర్నరుపతినీ పువ్వులచే అలంకరించిన పిమ్మట గవర్నరుదంపతులు దేవుని నగలను పరిశీలించారు.

మునిసిపల్ సంఘంవారి స్వాగతపత్రము

"తిరుపతి పౌరమహాజనుల పక్షమున 'ఉడుతాభక్తి' గ ఈ చిరు స్వాగతపత్రమును ఘనతవహించిన తమ దంపతులకు నేడు సమర్పింప గలిగినందులకు మేము అపరిమితి సంతోషపడుటయే కాక గర్వముకూడ పడుచున్నాము. ఏడుకొండలవాని నిత్యనివాస ధామమైన ఈ పరమ పుణ్యక్షేత్రమునకు నేడు తాము చేసియుట మాకు చాల ఆనందప్రదమైనది తమ దొరతనమువారి పట్ల మా భక్తితత్పర్యములను ఇందు మూలముగా మేము సవినయముగా తెల్పుకొనుచున్నాము.

ఈ ఆనందదాయకములో మా కష్టనిష్ఠురముల నన్నిటిని వెళ్లబోసుకొని, ఈ ఆనందమును కళంకపరుచుట మా కిష్టము లేదు. కాని తమ దొరతనమువారి దివ్య చిత్తము చిన్నగించవలసిన రెండు మూడు ముఖ్య విషయములను మాత్రము విన్నవించుకొనుచున్నాము పురజనుల సౌకర్యమునకును, వేలాదిగా ప్రతినిత్యము ఇక్కడికి వచ్చిపోవుచున్న యాత్రికుల సౌకర్యమునకును ఎడతెగని నీటి సరఫరా చేయవలెననే తలపుతో గడచిన అయిదారేండ్లలో మేము మూడు నీటిసరఫరా ప్రణాళికలను చేపట్టి పనిచేయబూనుకొంటిమి. ఒకటి చంద్రగిరివద్ద; రెండవది స్వర్ణముఖీ నదీతలములో; మూడవది చిరతానూరులో. వీనికై మేము రూ 16 వేలకుపైగా ఖర్చుపెట్టితిమి. ఈ ప్రయత్నములు కొనసాగి కార్యరూపమునకు వచ్చుసమయమునకు సరిగా "యుద్ధపరిస్థితుల మూలముగా ఈ పనులు ప్రస్తుతమునకు మానివేయవలసిన" దని ప్రభుత్వమువారు ఆజ్ఞాపించుటవల్ల ఇవి అంతతోనే ఆగిపోవలసివచ్చినది. ఈ ప్రణాళికల అవసరమును తాము కరుణతోచిత్తగించి, ఈ పనులు తిరిగి యథావిధిగా జరిగించుటకు ఉత్తరువు దయపాలింపవలె నని మేము పదివేల దండములు పెట్టి ప్రార్థించుచున్నాము. రెండవది: బియ్యము రేషనింగు. రోజురోజు, గంటగంట ప్రతి రైలుకు వచ్చి గుంపులు గుంపులుగా దిగి పడుచున్న యాత్రికబృందము ఇప్పుడు బియ్యము దొరకక, దేశము కాని దేశములో—ఇక్కడి భాషకుకూడ కొత్తవారై, రేషనింగుపద్ధతులు గ్రహింపనేరక తిండికి చాల తిప్పలుపడుచున్నారు. ఈ విషయము కూడ తమ దివ్య చిత్తమునకు తేవలె నని తమ ఘనతను గురించి ప్రార్థించుచున్నాము.

తరువాతి ముఖ్యవిషయము ఇక్కడి ఆరోగ్య విధానము. యాత్రికుల త్రొక్కిడి విశేషముగా గల ఈ స్థలములో ఆరోగ్యవిధానములందు చూపవలసిన శ్రద్ధను గురించి విస్తరించి చెప్పవలసినది లేదు. దానికై మేము మా రాబడిలో నూటికి 80 వంతులకుపైగా ఖర్చుపెట్టుచున్నాము. దేవస్థానమువారుకూడ ఈ దూరి ఆరోగ్య సౌభాగ్యమునకై కొంతకు కొంత ధన సహాయము చేయునట్లు ప్రభుత్వమువారు మద్రాసువిల్లా మునిసిపాలిటీ చట్టము 156-వ సెక్షను ప్రకారము ఉత్తరువులు సాయించవలెనని మా ప్రార్థన.

ఇంకొక ముఖ్యవిషయము. ఈ ఊరిలోనో, ఈ సమీపములోనో ఒక మొదటి తరగతి కళాశాలను నివాస సహితముగా నెలకొల్పి నడుపుటకు తిరుమల తిరుపతి దేవస్థానముల అధికారులు ఏర్పాటుచేయుచుండుట మాకు అపరిమితమైన ఆనందము నిచ్చుచున్నది. మేము వారి ప్రయత్నములను లనిశేతవిధములుగా శ్లాఘించుచు, దానికవసరమైన ప్రభుత్వానుమతిని కరుణించి, ఈ పట్టణమును ఒక ఉన్నత విద్యాస్థానముగా చేయవలెనని తమ ఘనతను ప్రార్థించుచున్నాము.

తమ దంపతుల హృదయకుహరములలో దాగి నవలువారుచున్న వాంఛలన్నింటిని ఫలప్రదముగా కొనసాగింపవలెనని మేము ఏడుకొండలవానిని, శ్రీ వేంకటరమణుని మనస్సూర్తిగా ప్రార్థించుచున్నాము.

శ్రీ వెంకటేశ్వర యాచక శరణాలయం

కొత్తభవనానికి గవర్నరుపతి ప్రారంభోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 10:

తిరుపతికొండమీద వుండే యాచకులకుగాను తిరుపతిలో ఇదివరకేర్పడి స్థాపించబడివున్న శరణాలయం యొక్క నూతన భవన ప్రారంభోత్సవం నేడు ఉదయం గవర్నరుపతిగారు జరిపారు. దేవస్థానంకమిటీ అధ్యక్షులు రా. బ. వి. రఘునాథరెడ్డిగారు శరణాలయ నివేదికను చదివి, గవర్నరుపతిగారికి స్వాగతమిచ్చారు. ఈ శరణాలయంలో 107 మంది యాచకులున్నారు. వీరిలో 87 మంది కుష్ఠురోగులు. ఈ శరణాలయానికి గాను ఏడాదికి రు. 12,000 ఖర్చు చేయబడుతున్నది.

తిరువాళ్ళ గవర్నరుపతి కుష్ఠురోగులకు గాను, కొత్తగా నిర్మింపబడిన భవనం యొక్క ప్రారంభోత్సవం చేసెను.

సరిహద్దు యుద్ధం

1 వ పేజీ తరువాయి

కుంది. అయితే, మణిపూర్ సంస్థానం ఇంఫాలులో సైనికకేంద్రం అవటంవలన, అచట ప్రజలకు కావలసినంత ధనంమాత్రం సమృద్ధిగా లభించటం ప్రారంభించింది. ఇన్నిధనరాసులను మణిపురవాసు లెపుడూ కలలోనైనా కనియుండరు. అయితే, పాపం, ఏమిప్రయోజనం? ఇతరప్రాంతాలనుండి దిగుమతులు పూర్తిగా ఆగిపోయాయి దిగుమతులకు పున్నది ఒక్కటేమార్గం. అది దిమపూర్ మీదుగా-ఆమార్గం ఒక్క సైనికశాఖ రవాణాలకే చాలకుండా వుంది. సంస్థానంలోవున్న ఆహార పదార్థాల నిలువలు చాల తక్కువ మణిపురవాసులకు కావలసినంత ధనం చేతులో ఆడుతున్నది. కాని ఏమిలాభం? తినుటకు మాత్రం ఆహారపదార్థాలు లేవు. ప్రజల సంపాదన విపరీతంగా హెచ్చినా, ప్రజాజీవిత ప్రమాణంమాత్రం తగ్గిపోయింది. యుద్ధకారణాలచేత-గ్రామాలలోని ప్రజ లిప్పుడు ఇతర ప్రాంతాలకు పోవలసివచ్చింది. అందుచేత రాబోవు వత్సరమైనా పంట పరిస్థితులు ఇంతకంటె ప్రోత్సాహకరంగా వుండే సూచనలు కనుపింపవు. తొలకరి వాన లపుడే ప్రారంభించాయి. వ్యవసాయానికిది ప్రారంభతరుణం. పొలములు దున్నటం ఇపుడే ప్రారంభం కావాలి. కాని వ్యవసాయకులు మాత్రం తమ గ్రామాలకు ఎన్నిమైళ్లదూరంలో వున్నారు. విత్తనాలకు వారు స్వగ్రామాలలో దాచియుంచుకొని వెళ్లినధాన్యాలు, బహుశా బూజుపట్టి కెడిపోయివుండాలి! అగమం ఒక నెలలోపున్నదైనా, ఈ రైతులు తమ గ్రామాలకు చేరుకోలేకపోగా-రాబోవు వత్సరం ఆహారసమస్య చాల విషమ మవుతుంది.

బ్రిటిషువలాకంలు ప్రజాపీడ్వాసం

ప్రస్తుతం ఈ ప్రాంతాలలో సాగుచున్న యుద్ధాలలో ఒక్క విషయం ముఖ్యంగా గమనింపవలసి యున్నది. మైదానప్రాంతాలలోని ప్రజలు, పర్వతారణ్యగ్రామాలలోని ప్రజలునూడ ఆత్మరక్షణకొరకు — బ్రిటిషుబాబులూ ఎక్కడ ఎరుగుతూవుంటుందో, అక్కడ "మూగు" చున్నారు. మొన్న నేను ఈశాన్యరంగంలోని ఉఖ్రుల్ పట్టణానికి వెళ్లటం తటస్థించి. త్రోవలో యుద్ధవ్యాలచే తమ గ్రామాలను వదలి, తర్లివచ్చుచున్న కొందరికుకులనుంచులు అనేకము కన్పించినవి. తమపిల్లలను వీపులపైకట్టుకొని మార్గాలు సమీపము సరకుగానక నడచుచున్న ఆ స్త్రీలు, తాము రక్షించుకొనగల్గిన సమస్త ఆస్తిని మూటలుగట్టుకొని శిరములపై నిడుకొని వెంటనడచుచున్న ఆ పురుషులును, అంతకంటె సంపన్నులవారి సామగ్రులతో నిండియున్న ఆయెడ్లబండ్లు ఇంఫాల్ పట్టణమునైపునకే నడచుచున్నవి. ఆ గుంపులో నాయనసనివలె గన్పించిన ఒక వ్యక్తిని నిలిపి నేను ప్రశ్నింపగా, ఇంఫాల్ కు 15 మైళ్ల దూరమునున్న తమ్నుపోక్ గ్రామము తమ నివాసమనియు, అది జపానీయులచే నాక్రమింపబడెననియు, ఉభయపక్షములకును ఆ ప్రాంతమున గతేడమున జరిగిన పోరాటములవలన తమ గ్రామమంతయు భస్మీపటలమైపోయెననియు, అందుచే ఇంఫాల్ పట్టణమునకు పారిపోవు మంటిమనియు బతికిమిగిలి చెప్పెను.

ఇంఫాలుకు పరిసరములయందలి నాగాపర్వత పంక్తులయందును, చిన్ పర్వత పంక్తులయందును నివసించు ప్రజలు, జపానీయుల దెట్టి ఆశ్రయముగా నొసగుటకు నిరాకరించిరి.

టిడ్డిం, టాయూ ప్రాంతాలలో నున్న మిత్రసేనలకు దుట్టుముట్టి చెదరగొట్టుటం, ఈశాన్య దిశనుండి ఇంఫాల్ పట్టణం మీదికి వచ్చిపడటం, ఇదియే, అస్సాంరంగంలో జపానుసేనలు మూడు వారాల క్రింద ప్రారంభించిన దాడియొక్క ప్రధాన లక్ష్యాలు. దాన్ని పురస్కరించుకొని, టిడ్డినుండి ఇంఫాల్ పట్టణానికి గల రస్తాను టామూనుండి ఇంఫాలుకు గల రస్తానూ, ఛేదించుటకు రెండుజపానుపటాలాలు బయలుదేరినవి. మరియొకదళం, చిన్ డ్విన్ నదిని దాటి కాబాలోయనుండా చొచ్చుకొనివచ్చి- ఈశాన్యదిశనుండి ఇంఫాల్ మీద పడటానికి బయలుదేరింది. కాని దక్షిణరంగాలలో మనసేన ఏమాత్రం సందియ్యక తీవ్రంగాప్రతిఘటించుచుండలన, జపానుసేనాధిపతులు తంత్రాలు మొదట్లోనే భగ్నమైనాయి

టిడ్డిప్రాంతంలోనున్న 17 వ సైనికదళం వెనకకు పై యధికారుల ఉత్తరువుల ప్రకారం టిడ్డినుండి ఇంఫాలుకు మరలివచ్చింది. అలా మరలిరావటంలో—తమ నడ్డగించిన శత్రుసేనలను చీల్చి చెండాడి 1800 శత్రుసైనికులను నిర్మూలించింది. మనసేనకు చెప్పదగినప్రాణహానియేమీ కలుగలేదు. మనమోటారు యంత్రశకటాలలో నూటికి 98 వంతులు సురక్షితంగా చేరుకున్నవి.

ఇంఫాల్‌కు ఈశాన్యాన శత్రువులు ఉఖ్రుల్ రస్తామీదుగా వచ్చి ఇంఫాల్‌కు 10 మైళ్లదూరానికి వచ్చారు. ఉత్తరాన- ఇంఫాల్-పిలుల్ లేక మణిపూర్ రస్తామీదుగ జపానుసేనలు సమీపించినవి. దీని వలన ఇంఫాల్‌కు సరకుల సరఫరుకి ప్రధాన రస్తాలు ఇంఫాల్‌కు ఉత్తరంగా 20 మైళ్లదూరంలో ఛేదించారు.

పశుప్రదర్శనము

1 వ పేజీ తరువాయి

పించు శాస్త్రము) సిద్ధాంతములను మానవ సంతతిలోకంటె పశుసంతతిలోనే యెక్కువ సులభముగా అమలులో పెట్టవచ్చును. ఏవిధముగా ధాన్యపుపంట యొక్క నాణ్యాధిక్యతతో సంబంధంలేక దేశీ భూమికి నీరు ఎరువుల సప్లయి యనుచుండునో, అదేవిధముగా, మంచి పశువులైనను, హీనపశువులైనను, అవి పశువులమేత విషయములో దాదాపు ఏకరీతి పరిమాణమును అనుసరించుచుండును. ఏవిధముగా తక్కువకరపు ధాన్యపు విత్తనములను నాటుటకు బదులు మేలు రకము ధాన్యపు విత్తనములను నాటి శ్రేష్ఠమైన ధాన్యపు పంటను పొందవచ్చునో, అదేవిధముగా, హీనజాతి ఆబోతులను బదులు పుత్తడిజాతి ఆబోతులను వుపయోగించి మన పశుజాతియొక్క నాణ్యమును పెంపొందించవలసియున్నది. అనేక శతసహస్రాబ్దములనుండియు—బహుశః ఆకాలపు నాటి భిన్నపు ఆర్థిక పరిస్థితులను బట్టి కాబోలు — మనదేశపు ప్రజల హృదయములలో- పశుపక్ష్యాదుల యెడల సహజముగా నాటుకొనిపోయిన ఘోరతదయ భావముయొక్క ప్రతిఫలముగా నేటికాలమునకు మనదేశపు మొత్తముమీద హీనజాతి పశువులసంఖ్య పూర్తిగా తరిగిపోయినది. పైన వుదహరింపబడిన ప్రస్తుత యుద్ధావసరముల వలన- హీనజాతి పశువులు చాలామటుకు నశించిపోవుట తటస్థించుచున్నది. ఈ సందర్భములో- మంచిపశువులను గాని ఉత్తరోత్తర వుపయోగించుటకు పనికివచ్చు పశువులను గాని- సైన్యపు అవసరములకై వినియోగించ కుండునట్లు ప్రభుత్వమువారు కిడుబాగ రూపతితో తీవ్రమైన చర్యలను తీసుకొని యున్నారు. అందువల్ల యుద్ధావసరములవలన నశించుపోవుచున్న హీనజాతి పశువుల స్థానే పుత్తడిజాతి పశువులను పెంచి, వృద్ధిచేసి, దేశములో ఉత్పత్తి అగుచున్నట్టియు కొదవిట్టియు మొత్తపు పశువుల సేత సప్లయిలవల్ల కష్ట ప్రతిఫలము పొందవలసిన బాధ్యత మనపై వున్నది.

ప్రజలు, జపానీయుల దెట్టి ఆశ్రయముగా నొసగుటకు నిరాకరించిరి.

టిడ్డిం, టాయూ ప్రాంతాలలో నున్న మిత్రసేనలకు దుట్టుముట్టి చెదరగొట్టుటం, ఈశాన్య దిశనుండి ఇంఫాల్ పట్టణం మీదికి వచ్చిపడటం, ఇదియే, అస్సాంరంగంలో జపానుసేనలు మూడు వారాల క్రింద ప్రారంభించిన దాడియొక్క ప్రధాన లక్ష్యాలు. దాన్ని పురస్కరించుకొని, టిడ్డినుండి ఇంఫాల్ పట్టణానికి గల రస్తాను టామూనుండి ఇంఫాలుకు గల రస్తానూ, ఛేదించుటకు రెండుజపానుపటాలాలు బయలుదేరినవి. మరియొకదళం, చిన్ డ్విన్ నదిని దాటి కాబాలోయనుండా చొచ్చుకొనివచ్చి- ఈశాన్యదిశనుండి ఇంఫాల్ మీద పడటానికి బయలుదేరింది. కాని దక్షిణరంగాలలో మనసేన ఏమాత్రం సందియ్యక తీవ్రంగాప్రతిఘటించుచుండలన, జపానుసేనాధిపతులు తంత్రాలు మొదట్లోనే భగ్నమైనాయి

టిడ్డిప్రాంతంలోనున్న 17 వ సైనికదళం వెనకకు పై యధికారుల ఉత్తరువుల ప్రకారం టిడ్డినుండి ఇంఫాలుకు మరలివచ్చింది. అలా మరలిరావటంలో—తమ నడ్డగించిన శత్రుసేనలను చీల్చి చెండాడి 1800 శత్రుసైనికులను నిర్మూలించింది. మనసేనకు చెప్పదగినప్రాణహానియేమీ కలుగలేదు. మనమోటారు యంత్రశకటాలలో నూటికి 98 వంతులు సురక్షితంగా చేరుకున్నవి.

ఇంఫాల్‌కు ఈశాన్యాన శత్రువులు ఉఖ్రుల్ రస్తామీదుగా వచ్చి ఇంఫాల్‌కు 10 మైళ్లదూరానికి వచ్చారు. ఉత్తరాన- ఇంఫాల్-పిలుల్ లేక మణిపూర్ రస్తామీదుగ జపానుసేనలు సమీపించినవి. దీని వలన ఇంఫాల్‌కు సరకుల సరఫరుకి ప్రధాన రస్తాలు ఇంఫాల్‌కు ఉత్తరంగా 20 మైళ్లదూరంలో ఛేదించారు.

ఆంధ్రవాఙ్మయ వికాసం

కాకినాడలో సీతాపతిగారి ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఏప్రిలు 7:

నిన్న సాయంకాలం శ్రీ గిడుగు సీతాపతిరావుగారు కాకినాడ రిక్రీజాన్స క్లబ్బులో ఆంధ్రవాఙ్మయ వికాసమును గురించి ఉపన్యసించిరి.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు శ్రీ సీతాపతిరావుగారి భాషాసేవను, వాఙ్మయమునందు వీరి తండ్రిగారు రామమూర్తిపంతులుగారు సాధించిన నూతన విధానములను, అభినందించుచు వీరి ఆదరమున ఆంధ్రభాష పురోభివృద్ధులు పెంపొందుచున్నవని సభ్యులకు కరుకపరచిరి.

శ్రీ సీతాపతిరావుగారు ప్రారంభమున భాష ప్రకృతిపరిణామసాధ్యస్త్రీమనియు దీనిని ఎల్లప్పుడును ఒకే తీరుగ నుండునట్లు నిర్బంధింపజాలచు వ్యాకరణవేత్తల ప్రయత్నములు అట్టి పరిణామమునకు భిన్నములగుటచే కొనసాగవనియు తెలియజేసిరి. వాఙ్మయము స్వతస్సిద్ధముగ నెడుగును కాని వ్యాకరణము అందుకు సాధనముకాదు. తామును శ్రీ రామమూర్తిగారును సవరల భాషకు లిపియును వ్యాకరణమునేర్పరచినది ఇట్టి సహజ పరిణామము గ్రహించుటచేతనే సాధ్యమైనట్లు వివరింపరచిరి. తెలుగుభాష నన్నయభట్టారకునికి పూర్వము వికాసము కలిగియుండలేదని యనకొనుట ప్రకృతిధర్మవిరుద్ధము. అంతకుపూర్వము భాషాభివృద్ధిని సూచించు చరిత్రాత్మకములగు శాసనములు, వాడుక వగైరా శాసనములందలి పద్యములవలనను మరి యితర విధములుగను నన్నయభట్టారకుని నాటికే భాష వృద్ధిగాంచిన దని యొప్పుకొనక తప్పదు. అయినను ఆనాటి వ్యాకరణసూత్రములకంటె కొన్నికొన్ని పరిణామభేదములతో యిటీవల వ్యాకరణసూత్రము శోధింపబడినవి. అవియును ఆయాకాలపు ప్రయోగముల ననుసరించి కవిసమ్మతముగ నాదరింపబడినవిగాని పరిణామవిరుద్ధములుకావు. ప్రయోగధర్మములను అనుకరించి స్థిరపరచుటకే వ్యాకరణమున కధికారముకలదుకాని భాషపెరుగుటలో ప్రతికూలముగ వినియోగించుటకు కాదు.

ఇందులకు ఆయానాటికవిప్రయోగములను వాని ననుసరించి యేర్పరుపబడిన సూత్రములను పెక్కు ఉదాహరణములతో వాఙ్మయ పురోభివృద్ధి సూచించిరి. గత శతాబ్దమునుంచి యిట్టి నూతన సూత్రములు తొగి నిరూపింపబడకుండుట భాషా వికాసమునకు కొంత లోటు తెచ్చుచున్నది మన శతాబ్దమున సాంఘిక, ఆర్థిక రాజకీయ వ్యవహారములలో సర్వతోముఖముగ విజ్ఞానాభివృద్ధి గానింపబడుచున్నది. ఇందుకు ఆంధ్రభాష పూర్ణస్వరూపము దాల్చి శక్తియుక్తముగ తోడ్పడుట ముఖ్యావసరము. భాషాపరిణామము చరిత్రాత్మకముగ క్లిష్టసమయమునందు వృద్ధినొందుట సహజము. ఇందులకు తోడ్పడుటకు భాషాసేవాతత్పరులందరును సమగ్రముగ పనిచేయవలసియున్నది అట్లుగాక చిరకాలముక్రిందట వాడుకలో నుండిన సూత్రములనే అనుసరించి తీరవలెనను నిర్బంధము ముందుంచుకొనినచో సంఘజీవనమునకు ప్రతికూలు లౌదురు. భాష యను వాగ్దేవి ముఖస్వరూపిణిగాని, లేఖిని కాదు; వ్రాత అభిప్రాయ ప్రచురణ సాధనము; వ్యాకరణము అందులకు పరికరముగాని మూలము కాదు. దేశపురజ్జనమునకు భాషను సాధనముగ గొని యెల్లకాలము వాఙ్మయసేవ చేయవలసియుండును. ఇట్టి ప్రయత్నములను ప్రబంధకర్తలు పూర్వకముగనే గాని మరి యితరవిధముల పనికిరాదనుట అసమంజసము, పురాణ ప్రబంధశైలియు గద్యపద్యాత్మకములగు ఖండ, వ్యాసరూపములగు మరి యెన్నియో తెరగుల భాషా వికాసము గలుగవలసియున్నది. వీటిలో నేదియు నిర్లక్ష్యభావముతోను నిరుత్సాహపూర్వకముగను యుండరాదు. వాఙ్మయాదరణ సంపూర్ణముగ గ్రహించబడినప్పుడే సంఘమునకు శ్రేయోదాయకమగును.

మదరాసు బడ్జటుపై గవర్నరు అడ్వైజరు

మద్రాసులో హుద్దుగారి యుపన్యాసము

6-వ తేదీ సాయంకాలము 5½ గంటలకు మదరాసు విశ్వవిద్యాలయములో ఆర్థికసంఘ యాజమాన్యమున శ్రీ పచ్చియప్ప కాలేజి ప్రిన్సిపాలుగారి యధ్యక్షతను గవర్నరు అడ్వయిజరు హౌస్. యం. హుద్దుగారు మదరాసు బడ్జటుమీద నుపన్యసించిరి. లెక్కేస్టేటు కౌన్సిలు లేని సమయములో గవర్నరు సలహాదార్లు ప్రజోపకారకమగు కార్యములు కొలవిలంబనమ్ము లేకుండగా దామే యెప్పటికప్పుడు చేయుచున్నామనియు అన్ని రాజధానుల కంటె మదరాసు రాజధాని ఆర్థికముగ మంచిస్థితియందు ఉన్నదనియు యుద్ధానంతరము ప్రభుత్వమువారు నిలువచేసిన డబ్బు ప్రజోపకారకమైన కార్యములకు వినియోగపరుపబడునని తెలియజేసిరి. సభికులు వివిధవిషయములు ప్రశ్నింపజవాబుల నిచ్చిరి. చెనకటి అనుభవముల బట్టి మదరాసురాష్ట్రమును కేంద్రప్రభుత్వమువారిచే ఆర్థికముగా అనాదరణ చేయబడినదనియు, నిలువసొమ్ములు కేంద్రప్రభుత్వమువారు యేదియో కొరతకు తీసుకొని పోగూడదా యని ప్రశ్నింపగా నుండట్లు జరుగుట కవకాశములు లేవని జవాబిచ్చిరి సేల్సుటాక్సు వృద్ధి చేయుట మూలమున ప్రజాసామాన్యమునకు సులభముగా లభ్యమగు పదార్థములపైగూడ చేతులు మారడములో ఒక సరుకుపై చాలసార్లు యీ పన్నుపడుటపై దీనిపాదల తీరికము చాలదుర్భరముచున్నదని తెలుపగా, యితరదేశములకంటె హిందూదేశములో సేల్సుటాక్సు చాలతక్కువగా నున్నదనియు, కూలీల ఆదాయము పూర్వముకంటె చాలవృద్ధియైనదనియు, రైతులు యితరపన్నులు చెల్లించుచుండుటచే వ్యవసాయ ఆదాయముపై అదపు పన్ను విధించలేదనియు జవాబు చెప్పిరి. దేవనింగు పట్టణములలోను పల్లెలలోను నిర్బంధముచేయుతరణములో ప్రభుత్వమువారు సహకార స్టోర్సన్యాప్తికి, తణిగికి, సహాయమిచ్చెడి సిబ్బంది, డబ్బుహామీ, ఒక్క సంవత్సరము మాత్రమే యిచ్చి అకస్మాత్తుగా తీసివేయుట అన్యాయము కాదా యని ప్రశ్నింపగా, తమకు సంబంధించినవిషయము కాదనియు, అభివృద్ధి శాఖాసలహామంత్రి యీ స్కీము విషయమై శిఫార్సుచేయలేదనియు, సహకారడిపార్టుమెంటులో తగినంత తర్ఫీదు పొందిన శిబ్బంది లోటుగానున్నదనియు, ఉద్యోగేతర సహకారసంస్థల నిర్వహణము ప్రభుత్వయోధ్యసుచేయుట అనుచితమనియు చెప్పి రిజస్ట్రారు యీ శాఖా గవర్నరుగారి సలహాదారు యీ విషయమై తిరిగి ప్రయత్నింపగల ఆర్థికశాఖలో ఎట్టి ఆటంకములు కలుగుండవనియు జవాబు చెప్పిరి. సభ్యులు శ్రీ బి. వి. నారాయణస్వామిగారు విద్యా, వైద్య, తదితర పురోభివృద్ధిశాఖలకు ప్రభుత్వమువారు యీ తరుణములోనే హెచ్చువ్యయము ఖర్చుపరచవలెనని చెప్పి సభను ముగించిరి. వందనములతో సభ సమాప్తి చెందినది.

శ్రీ కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు ప్రసంగించుచు శ్రీ సీతాపతిగారు చెప్పిన విషయములలో కొన్ని భిన్నాభిప్రాయములకు తావిచ్చునవైయున్నను వీరు చేయుచున్న భాషాసేవ ప్రజాబాహుళ్యముచే నభినందింపబడుచున్నదని నుడివిరి.

శ్రీ ప్రతివాదిభయంకర పార్థసారథిగారు శ్రీ సీతాపతిరావుగారికి వందనములు తెలియజేయుచు భాషాసేవ చేయుటలో విశృంఖలత్వము పనికిరాదని వీరు స్పష్టీకరించినందులకు తమ యామోదమును వెలిబుచ్చిరి.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

ఒంగోలు

స్థానిక టౌనూరు లైబ్రరీ భవననిర్మాణార్థికిగాను శ్రీమతి టంగుటూరి సూర్యకుమారిగారు జయరాంటాకీస్‌లో సంగీత కాలక్షేపం జరిపిరి.

నంద్యాల

పురపాలకసంఘం ఎలిశెట్టి కొండయ్యశెట్టిగారి యధ్యక్షతను సమావేశమై స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు శాశ్వత రికగ్నిషన్ ఇవ్వవలసిందని ప్రభుత్వంవారిని కోరుచూ తీర్మానించారు.

ఏలూరు

స్వర్గీయ వెల్లంకి కృష్ణమూర్తిగారి కుటుంబమునకు సానుభూతి తెలియజేయడానికి స్థానిక దివ్యజ్ఞాన సమాజమందిరంలో సో. లింగయ్యగారి అధ్యక్షతను ఈ రోజ సభజరిగింది. మాదేటి రామచంద్రరావు, నందిరాజు చలపతిరావు, మ. చంద్రశేఖరంగార్లు కృష్ణమూర్తిగారి సేవను గుర్తించి ఉపన్యసించారు. వీరి కుటుంబసహాయార్థ మొకనిధిని వసూలుచేయ నిశ్చయించినారు. అందుకు మాదేటి రామచంద్రరావుగారు 100 రూ వాగ్దానంచేసినారు.

బరంపురం

స్థానిక పురపాలక సంఘం పాకనాటి నారాయణరావుగారి యధ్యక్షతను సమావేశమై శత్రువిమానదాడి జరిగినప్పుడు, అవసర పనులందు నిమగ్నులైన పౌరపనివారికి తగు వసతుల కల్పించు విషయమై చర్చించిరి. వీరి కవసరమగు ఆహారపదార్థాలను మునిసిపాలిటీవారే కూడబెట్టవుంచవలెనని ఎ ఆర్. పి. వారు చేసిన సూచనను ఆలోచించిరి. 3000 రూపాయిలతో వీరి కొక స్టోర్సు నిప్పుడే స్థాపించి సరుకును విక్రయించుతూ వుండుటకు తీర్మానించారు.

తెనాలి

దేశోద్ధారక నాగేశ్వరపంచమ పరుపు ప్రదర్శనం 3 నుంచి 7 వ తేదీ వరకూ జరిగింది. ప్రతిరోజూ వుదయం సాయంత్రం ఎద్దులపందెములు జరుపబడినవి. పందెములందు గెలుపొందిన ఎద్దుల యజమానులకు పురపాలకసంఘాధ్యక్షులు అబ్దుల్ వాహబ్ సాహెబుగారు బహుమతుల పంచిరి. ప్రదర్శనోద్దేశ్యముల గురించి శ్రీ నన్నపనేని వెంకట్రావుగారు దీర్ఘముగా ప్రసంగించుచు ధాన్యముల అధికోత్పత్తికి రైతులు ఆధునిక పద్ధతులనవలంబించవలెననీ, వ్యవసాయానికి భారతదేశములో ముఖ్యాధారమైన పశుసంపదను జాగ్రత్తగా కాపాడి వృద్ధి చేయాలనీ చెప్పారు.

దారుణమగు హత్య

నంద్యాల, ఏప్రిల్ 8: ఈ తాలూకా ఈర్నపాడుగ్రామ పార్టీ నాయకులు గాజుల చలమన్నగారు బయటిపూరుగ వచ్చి తిరిగి వచ్చుచుండగా మార్గమధ్యమున ఎవరో హత్యచేసిరని తెలియుచున్నది. బండి ఆత్మకూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు యన్. రామచంద్రన్‌గారు విచారణచేసి అనుమానంపై మర్గన్ని అరెస్టుచేసిరి విచారణ జరుగుచున్నది. (స్వ వి.)

పురుగుల బాధ

గూడూరుప్రజల అవస్థలు

(స్వకీయవిలేఖరి)

గూడూరు, ఏప్రిలు 8:

ప్రకృతి విచిత్రపరివర్తనమును పొందుచున్నది. ఈ తారణసంవత్సరము ప్రారంభమైనది లగాయతు క్లయిమేటులోని వికృతములు పొడచూపుచున్నవి. ఊరగాయలలో పురుగులు, నెన్నపూస నిల్వలలో పురుగులు కనిపించుచున్నవి. ఆపురుగులు పొడచూపినపదార్థములు నిమిత్తుయులుగా మారుచున్నవి. మనబోలుప్రాంతమున ఒకపేదరాలు పురుగులుపట్టిన ఊరగాయను పారవేయుటకు మనస్సొప్పక ఆపురుగులు కనిపించినభాగమును తీసివేసి మిగిలిన భాగము నుపయోగించినది. తత్ఫలితముగా నామె తలవాసిపోయినది. ఒకరోజంతయు ప్రాణాపాయస్థితిలో నుండినది. ఎన్నో చికిత్సలు చేసినమీదట ప్రమాదస్థితి తొలగిపోయినది. తక్షణం పురుగులు కనిపించిన మీగడను, ఊరగాయలను గుంటలు త్రవ్వి పూడ్చివేసినారు. ఇంకను కొందరు పూడ్చివేయుచున్నారు. నేతిలో సైతము పేను పొరపైన ఒకటి రెండు చోట పురుగులు అంచులలో కనిపించినవి. మనుషులలో నవమాల నూటికి డెంగ్యుజ్వరము దికి ప్రాకియున్నది. అన్నిచోట్ల విరివిగా 'అమ్మవారు' ప్రాకుచున్నది. పేపక్షములు నిలువున ప్రోడులై పోయినవి. పపులలో వింతజబ్బులు కనిపించుచున్నవి.

భారతదేశము ఏకము, అఖండము

సంస్థానములహిందూమహాసభలో కపర్దీ ఉద్బోధము

షిమోగా, ఏప్రిలు 8.

నేడిచ్చట సమావేశమైన ప్రథమ అ. భా. సంస్థాన హిందూమహాసభలో బి. జి. కపర్దీ అధ్యక్షతన వహించుచు వైదర్భికముగా భారతదేశము ఏకము, అఖండము అని ప్రకటించియున్నట్లు చెప్పిరి: —

'సంస్థానములందు నివసించు ప్రజలు బ్రిటిషు ఇండియాలో నివసించు ప్రజలకంటె యెంతమాత్రము భిన్నులుకారు. అందరి విజ్ఞానము, మతము, ఆచారవ్యవహారములు, సంప్రదాయములు ఒక్కటే. అందరికి తమమాతృదేశముయెడల భక్తి కలదు. బ్రిటిషుపాలితభారతదేశ మని భారతీయులచే పాలింపబడు భారతదేశమని కృత్రిమముగా మనదేశము విభజింపబడినను పవిత్రమగు ఈ భరతఖండము ఏకము, అవిభాజ్యమునై యున్నది.'

కపర్దీగారు పాకిస్థానును నిరసించి అది అత్యంతము అనర్థదాయకమనియు, అన్ని విధముల దానిని ప్రతిఘటింపవలెననియు 1942 సం॥ డిసెంబరులో డా॥ సవర్కరుగారు చెప్పిన వాక్యములను బలపరిచిరి. సంస్థానాధిపతుల విషయమై ప్రస్తావించుచు ప్రజలకు ప్రభువులుగా నుండు భాగ్యము, సేవకులుగా నుండు గౌరవము వారికి కలిగెననియు కోటానకోట్ల ప్రజలకు సేవ చేయు నవకాశము వారికి కలదనియు సమయానుకూలముగా ప్రవర్తించి కేవలము భోగలాలసులుగాక ప్రజల యెడల నిర్వర్తింపవలసిన విధులను సంస్థానాధీశ్వరులు నిర్వర్తింపవలెననియు కోరిరి.

సంస్థానాధీశ్వరులు స్వంత ఖర్చుకై పుచ్చుకొనదగిన ద్రవ్యమునుగూర్చి ప్రస్తావించుచు, అందువిషయమై ఇష్టము ప్రభువు తనూరుచేసి యుండిన మెమోరండమును సమర్థించిరి. తన గౌరవ ప్రతిష్ఠకు యెంత అవసరమో అంత సంస్థానాధీశ్వరుడు పుచ్చుకొని మిగిలిన ఆదాయమును ప్రజల అభివృద్ధికై వినియోగింపనివ్వవలెనని ఇష్టమన్నట్లు ప్రభువు చెప్పియుండెను. 562 సంస్థానాధీపులలో 53 రు మాత్రమే తమ స్వంత ఖర్చును నియమించుకొని రని చెప్పిరి.

రాజకీయములు హిందూ ధర్మానుగుణముగా చేయుటయు, హిందూ స్థానము నందలి ప్రజలను రణకోవిదులుగా చేయుటయు హిందూమహాసభ ఆదర్శమని చెప్పుచు, చరఖా, హిందూమహమ్మదీయ ఐక్యము అను తొలనాటి భావములను విడనాడవలెననియు, సంస్థానములలో గరపబడుచున్న సైనికశిక్షణమును అందరు పొందవలెననియు, స్వతంత్రము, నిష్పక్షపాతమునగు పత్రికలుండవలెనని కోరుటవసరమనియు కపర్దీగారు చెప్పిరి.

500 పైగా ప్రతినిధులు

(పూర్వ వార్త)

లేడిచ్చట ప్రారంభమగు ప్రథమ సంస్థానముల హిందూమహాసభకు 500 కు పైగా ప్రతినిధులు వచ్చియున్నారు. వచ్చినవారిలో ముఖ్యులు డాక్టరు మూంజీ, డాక్టరు వరదరాజులు నాయుడు, దివాన్ బహదూర్ కె. ఎస్. రామస్వామిశాస్త్రి, ప్రొ॥ దేశ్‌పాండే, ఎం. వి. గణపతి, వి. ఎల్. నాయుడుగారలు కలరు.

బ్రిటిషు ఇండియా యందు పనిచేసుచున్న అ. భా. హిందూ మహాసభద్వారా సంస్థానముల యందలి 10 కోట్ల ప్రజల క్షేమమును కాపాడుట సభోద్దేశ్యమని చెప్పబడుచున్నది. డా॥ సవర్కరుగారును, ఈ సభాధ్యక్షులుగా నెన్నుకొనబడిన బి. జి. కపర్దీగారును నేటి ఉదయము యిచ్చటికిరాగా వారికి స్టేషనులో సన్మానము మొనంగి ఊరేగింపతో విడిదికి తీసికొనిపోయిరి.

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ సందేశము

సభవారికి డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారి క్రింది సందేశ మొసంగిరి.

"సంస్థాన ప్రజలు బ్రిటిష్ ఇండియా ప్రజలతో చేతులుకలిపి దేశస్వాతంత్ర్యమునకై పోరాడ పిలగుటసుగానుపీర సర్కారుగారు మనకు ప్రేమాస్పదమైన అశయములను సంస్థానములవారికి బోధించి ఉత్సాహపూరితులనుగా చేసెదరు భారతదేశములో "స్వేచ్ఛ ఐక్యము" వున్నప్పుడే మనము శాంతియుతముగా జీవింపగలుగుదుము. అ. ప్రె.

మస్లిమ్‌లీగు పార్లమెంటరీబోర్డు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:

దరఖాస్తుల పూర్వపు అనుమతము ఆరు నెలలు అ. భా. ముస్లిమ్‌లీగు ప్రాథమికశాఖలలో సభ్యులుగానున్నవారిని తప్ప మరెవ్వరిని ముస్లిమ్‌లీగు అభ్యర్థులుగా నిలుపనూడదని ముస్లిమ్‌లీగు కేంద్రపార్లమెంటరీబోర్డువారు నిన్నటిసభలో నిర్ణయించిరి. (అ. ప్రె.)

దక్షిణాఫ్రికా హిందూ మహాసభ

హిందూ విజ్ఞాన ప్రచారము కిధ్యక్షుని సూచన

పెట్టుబర్గు ఏప్రిల్ 8 —

దక్షిణాఫ్రికా హిందూమహాసభా బహిరంగసమావేశం నేటి మధ్యాహ్నం కిటీ హాలులో ప్రారంభమైనది. దేశమునందన్ని ప్రాంతములనుండియు హిందూమతి, విద్యాసంస్థలన్నిటినుండియు నీ మహాసభకు చాలమంది ప్రతినిధు లరుదెంచిరి.

నేటాలు పరిపాలనాధికారియగు హీటన్‌నికొల్సుగారి మహాసభకు సందేశము నంపుచు, హిందూమతము సత్యసత్ప్రధానమైనదనియు అందు చే, ఈ దేశమునందలి హిందువులు తమ వ్యక్తిత్వమునకు భంగము కలుగకుండ అన్య జాతీయులతో కలసిమెలసి క్రమముగ అన్యోన్యభావమును పెంపొందించుకొనగల్గుదురని ఆశించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులగు ఆర్. ఎస్. నాయుడుగారు ప్రతినిధులకు స్వాగతమొసగుచు, దక్షిణాఫ్రికాయందలి భారతీయులలో హిందువులే అత్యధిక సంఖ్యాకులనియు, అందుచే వారిలో సంపూర్ణమగు ఐక్యతను పెంపొందించుకొనుటకు కేంద్రసంఘ మొకటి చాల అవసరమనియు నుడివిరి. భారతదేశమునుండి హిందూమత ప్రచారకుల రప్పించి ప్రచార మొనర్చుట కవసరమగు ప్రణాళిక నొకదానిని సిద్ధపరచుట చాల అవసరమని సూచించిరి.

ఆర్. ఎస్. శెట్టిగారధ్యక్షత వహించుచు, తమకు నివాసమొసగి జీవనోపాయము లకల్పించి పోషించుచున్న దక్షిణాఫ్రికా దేశముయెడల భారతీయు లెంతయు కృతజ్ఞతతో నుండవలెననిరి. ఆకృతజ్ఞత కార్యరూపమున వెలిబుచ్చవలెనన్న — ఆ దేశమున నొక హిందూకళాశాలను నెలకొల్పి నిర్వహించుటకంటె ఉత్తమమగు సాధనాంతర ముండదు. ప్రాచీ, ప్రతీచీ జాతుల సమావేశరంగముగ నీదేశమున నట్టి కళాశాల ఉభయవిజ్ఞానములను, నాగరికతలను సమ్మేళనమొనర్చి, మానవాభ్యుదయమును సాధించుకొనుట కెంతయో తోడ్పడును. (రాయిటరు)

కటక్‌లో అరెస్టులు

జలియన్‌వాలాబాగ్ సంస్మరణ సందర్భములో

కటక్, ఏప్రిల్ 8:

జలియన్‌వాలాబాగ్ సంస్మరణార్థం ప్రదర్శనం చేసినందువలన నేడు నలుగురు కాంగ్రెసువారులను పోలీసులు అరెస్టు చేసిరి.

ఏప్రిల్ ఒకటవతేదీన విడుదలైన మాహోర్‌గారిని తిరిగి నేడు అరెస్టుచేశారు. జగత్సింగపూర్ పెండ్లి సందర్భంలో 15 రోజులు పెరోలుపై మాజీ (కాంగ్రెసు) రిపబ్లిక్ మంత్రి సత్యానందకౌనూంగోగారిని విడుదల చేశారు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే - టెండరు

1. దిగువ తెలిపిన సబ్‌డివిజనులు, సెక్షనులలో మెయింటెనెన్సు కంట్రాక్టులకు సీలుచేసిన బిడ్ టెండర్లు చీఫ్ యింజనీర్‌గారిచే తీసికొనబడును.

1. బ్రాడ్ గేజ్

సబ్ డివిజను లేక సెక్షను	నుండి	వరకు
(1) ఆర్కోణం (సెక్షన)	తిరువలంగాడు (చేరి)	నార్త్ వెస్టు లైన్ మైలు 44/5-కి మరియు ఆర్కోణం సదిపాయము నార్తువెస్టు సౌత్ వెస్టు లైనులమధ్య జాంక్షనులో సౌత్ వెస్టు లైనులోని మైలు 44/11-12.
(2) ఆర్కోణం (సబ్ డివిజను)	నార్తువెస్టు లైను మైలు 44/11.12	అత్రగుంట్ల (చేరి)
(3) నుత్తి (సబ్ డివిజన్)	అత్రగుంట్ల(మినహా)	కాయచూర్ (చేరి)

2. మీటర్ గేజ్

(4) పాకాల (సబ్ డివిజన్)	ధర్మవరం (మినహా) కొట్పాడి (మినహా)	పాకాల (చేరి) గూడూరు (మినహా)

2. టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను. సదరు ఫారములు ఒక్కొక్క సబ్‌డివిజను లేక సెక్షనుకు ఫారము 1-కి రు 10/-ల వంతున చెల్లించి మద్రాసు, పార్కుటౌన్ చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో తీసికొనవచ్చును. ఈ డబ్బు వాపసు యివ్వబడదు. టెండర్లు 16-5-1944 మంగళవారం మ॥ 12 గం॥కు మించకుండా చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసుకు చేరునట్లు పంపుకొనవలెను. నిర్ణీతఫారములో లేని యే టెండరయినను విచారింపబడదు.

3. తక్కువ టెండరుగాని యే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ యింజనీరుగారికి లేదు.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తివిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- ముందే పంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులిచ్చి పుస్తకమంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.





సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆడ్డగ్లను యీదినువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

తటస్థదేశాలకు అమెరికా హెచ్చరిక

శత్రువుకు తోడ్పడరాదని హల్ ప్రకటన

'మిత్రరాజ్యములకు సంఘీభావమే బలము'

వాషింగ్టన్, ఏప్రిల్ 9:

యుద్ధంలో ఉభయత్రా లాభింపజూచే తటస్థరాజ్యాలను అమెరికా విదేశాంగ మంత్రి కార్డెల్ హల్ ఈ విధంగా హెచ్చరిస్తున్నాడు: "తటస్థదేశములు అక్షరాజ్యములకు సాయపడరాదు. మిత్రరాజ్యములు వద్ద సప్లయిలను పొంది, వారి సైన్యమును నాశనం జేసే ప్రయత్నములకు తటస్థదేశములు దోహదమిస్తూవుంటే, మేము ఇక ఎంత మాత్రం అట్టి పద్ధతిని ఆమోదింపజాలము

"తటస్థదేశములు తమకు విఘాతకరమైన రీతిని ప్రవర్తించవలెనని మేము కోరడం లేదు. శత్రువుకు సహాయం పంపి, యుద్ధం మరికొంతకాలం జరగేటట్లు చేయవద్దనే మా కోరిక. ఈ దేశముల స్వాతంత్ర్యమును మేము మెల్లప్పుడును గౌరవించితిమి యుద్ధములో మాతో చేరవలెనని మేము మే దేశాన్ని బలవంతపెట్టలేగు. శత్రువుకు సహాయపడనద్దనే మరిమరి ఆ దేశములను మేము కోరుతున్నాము

మిత్రవిజయమే తటస్థదేశాల ముక్తిమార్గం

"తటస్థదేశాలకు మొదలేనుంచి మే మొకమాట ముఖ్యంగా చెబుతూవచ్చినాము. అదేమిటంటే - మిత్రరాజ్యవిజయం ద్వారానే ఆ దేశాలకు ఉత్తరోత్తర స్వాతంత్ర్యసంరక్షణ వీలవుతుంది లేకుంటే అవి స్వతంత్రదేశాలుగా వుండనేరవు

"శత్రువుకు ఆ దేశాలు చేయగల సహాయాన్ని చాలవరకు తగ్గింపు చేయించడానికి ప్రయత్నించాము. ఆ ప్రయత్నాలు పూర్తిగా కొనసాగలేదు ఎప్పటికప్పుడు రాజీపడుతూ పోతూవచ్చాము ఇటివరకు తటస్థదేశాలతో గట్టిగా మాట్లాడగలశక్తి మనకు లేకపోయింది.

మనశక్తి పరిమితమై వుండెను. ఇప్పుడు మిత్రమండలికి బాగా బలం కలిగింది. ఐనప్పటికీ ఆత్మవినాశానికి పాల్పడమని తటస్థదేశాలను మేము కోరడంలేదు. శత్రువుకు సహాయం పంపి యుద్ధాన్ని, తత్ఫలితమైన హింసాకాండను మరింత దీర్ఘం చేయవద్దని మాకోరిక."

మిత్రమండలి: ఫ్రెంచికమిటీ

ఫ్రెంచి విమోచన సంఘంపట్ల అమెరికా వైఖరిని కార్డెల్ హల్ ఇట్లు వివరించెను: "ఫ్రెంచి దాస్యవిమోచన సంఘం ఫ్రాన్సు ప్రభుత్వం కాదు గనుక ఆ సంఘాన్ని ప్రభుత్వంగా పరిగణించడానికి వీలు లేదు.

"ఫ్రెంచి దేశంనుండి జర్మనులను తరిమివేయడానికి మిత్రబల సర్వ సైన్యాధిపతికి సర్వాధికారం వుండవలెను"

"ఫ్రెంచి విమోచన సంఘం నాయకత్వంవహించి కార్యక్రమాన్ని నడిపించవలసిందే. కాని సాధ్యమైనంత త్వరలో ఫ్రెంచిప్రజలే తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవలెనని మా అభీష్టం. విమోచనసంఘం శాశ్వతంగా ప్రభుత్వాధికారంచలాయించే పద్ధతి మాకిష్టంలేదు."

ఇటలీ - మిత్రమండలి

ఇటలీ పరిస్థితిగురించి కార్డెల్ హల్ ఇట్లనెను:—

"స్వతంత్ర ప్రజాతంత్ర ఇటలీ ఉద్యమమే అమెరికాకు శ్రేయస్కరం. ఇటలీలోగాని మరే దేశంలోగాని నాజీతత్వంతో మాకు రాజీలేదు. ఇటలీని గురించి మిత్రరాజ్యములు మాస్కోనుండి చేసినప్రకటనను అనుసరించే అక్కడ ప్రస్తుతం మిత్రమండలి వ్యవహరిస్తున్నది. ఈ ప్రయత్నం జయప్రదమైన దనే సూచనలు అగుపిస్తున్నవి. ఇటలీ ప్రజాపక్షముల కూటమి సమావేశమై దేశాన్ని ప్రజాతంత్ర రాజ్యాంగయాత్రానుసారం పునరుద్ధరించకలెనని ఆలోచిస్తున్నది."

సంఘీభావమే బలము

భవిష్యత్తును గురించి ప్రస్తావిస్తూ మిత్రరాజ్యముల మధ్య ఏకీభావ ప్రాముఖ్యాన్నిగురించి కార్డెల్ హల్ ఇట్లు ప్రసంగించెను.

"అమెరికా బ్రిటన్ రష్యా వైఖరులు ఏకీభావం గలిగి మెలగనిదే ప్రపంచశాంతికి సక్రమమైన పునాదులు పడవు. మిత్రమండలిలో సంఘీభావం లేనివాడు సంధిపత్రములన్నీ కాగితపు ముక్కలపైని విలువలేని వ్రాతలుగా వుండిపోతాయి మళ్ళీ దురాక్రమణదారుడు కొత్తవాడొకడు తలెత్తి రాగలడు.

"అట్లాంటిక్ ప్రణాళిక, కెయిరో, టెహరాన్, మాస్కో ప్రకటనల పరిమితులను మే మెరుగుదుము. అన్ని సమస్యలను పరిష్కారమార్గాలను ఆ ప్రకటనలు యిదమిత్థమని సూచించలేదు ఆ విధంగా సూచించే ప్రకటనలను సిద్ధంచేయడం అవివేకం కూడాను. అది కేవలనిరర్థకయత్నం.

"అట్లాంటిక్ ప్రణాళిక కొన్ని ముఖ్యసూత్రములను వివరించింది. అంటే, యీక అక్కడినుంచి దానిలోని మాటలను పదజాలాన్ని పరీక్షించి బయటకు లాగి అర్థం తీస్తే ప్రతిసమస్యకు సమాధానపూర్వకంగా పరిష్కారమార్గం చూపగల శాసనప్రణాళిక కాదది.

సరిహద్దు తగాదాలు

యూరప్‌లో దాదాపు 30 సరిహద్దు తగాదాలన్నవి యుద్ధసమయంలో ఇవన్నీ తీరేవేనా? అట్లని కొన్నింటి విషయమై స్నేహపూర్వకంగా సమాధానం కుదరకపోదు. ఈ దాహరణకు-పోలండు రష్యా పాలిమేర తగవు. తగవు తీర్చడానికి పరాయపడేటందుకు అమెరికా నేటికీ సిద్ధంగానే వున్నది

రహస్యపుటొడంబడికలు లేవు

మిత్రరాజ్యములకు మధ్య రహస్యపు టొడంబడిక లేవీలేవంటూ, అంతర్జాతీయ శాంతిస్థాపనసంస్థ నిర్మాణాన్ని గురించి కార్డెల్ హల్ ఇట్లనెను:—

ఈ సంస్థలో చేరిన దేశములన్నీ, సంస్థ నిర్ణయానుసారం తప్ప, ఏ దేశంకూడా బలప్రయోగం చేయరాదు. శాంతిస్థాపనకు ఇట్టి శాసన అవసరం. ఈ సంస్థ నిర్మాణ విషయంలో అమెరికా కాంగ్రెసు (సార్వభౌమత్వం) ప్రభుత్వానికి బాగా తోడ్పడవలెను.

"శత్రువుతో రాజీలేదు. అది నిష్కర్ష మన విదేశాంగనీతి ఇందువిషయమై అతిస్పష్టం"

యూరప్ రాజకీయాలను గురించి కార్డెల్ హల్ ఇట్లనెను:—

యూరప్‌లో ప్రజాతంత్ర ప్రభుత్వాలు నెలకొనడమే మన ఆశయం. అని మనతో చేరి శాశ్వతశాంతిస్థాపనకై కృషి చేయవలెనని మన కోర్కె. యూరప్‌లో అమెరికాకు శ్రేయోదాయకమైనమార్గం ఇదే.

ఫ్రాన్సు బెల్జియంతీర ప్రాంతాలనుముంచేశారు

నాజీసేనాములచర్య?

న్యూయార్కు, ఏప్రిలు 8:

ఫ్రాన్సు, బెల్జియము దేశములందలి జర్మను సైన్యాధికారులు, ఉత్తర సముద్రతీర ప్రాంతమున గట్టుంటెలెట్టి 8 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణము గల ప్రదేశమును జలప్రవాహముతో ముంచివేయుటకు ప్రారంభించిరని న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక నేడు ప్రకటించెను. ఈ చర్యలన, ఫ్రాన్సందును, బెల్జియందును 80 లక్షల ప్రజలు తమ గృహములు గోల్పోయి నిరాశ్రయులైపోవుదురు.

రాయిటరు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 10:—

ఖీరుపెసగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సలోస్తా గిడ్డంగిసరు) క్రాత్తరకం (మెషినవస్త్ర డిటో అపిసుపెల 72-8-0: 75-0-0 పేరుపెసగ మాన (ఇంగ్లీసు కాండి 500 పౌనుగంది) 1 కి చెకుఒరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేర్స్‌టా స్పేతో నవా 170-0-0 పెంకాయ మాన 38 పౌనుగం దన్నా 1 కి 18 0-9 కొబ్బరి నూనె (ఎలోసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనుగంది 1 వ రకం 208-0-0:

పత్తి: కాన్పురు 48-3-3. 49-8-3. బంగారు, వెండి: నవరసు 1-కి (దోకుదర) 52 4 0: నవరసు 1 కి (ఎల్లరదర) 52-8-0 పెద్దా బంగారు తులం 76 0-0: గోల్డు మోహరు 1 కి 75-14-0: పేము వెండి తులము 100 కి (కిలో) 136 0-0: తులం వెండి 1 కి 1-6-0.

స్వదేశీ మిల్లునూలు: మధురమిల్లునూలు 20" నెం. (10 పౌ॥ లకట్ట) బూడిదెరంగు స్టాకులేదు 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-3-0 60 నెం. 11 (5 పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనులు) 29-14-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-2-0: 40 నెం కామదేను (10 పౌ॥) 21-10-0: 60 నెం. వయసీదు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కాశారి (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం. అళగప్ప కొచ్చిన్ (5 పౌను) 20-9-0 80 నెం వయసీదు (5 పౌనులు) స్టాకులేదు. 80½ నెం యితరరకాలు (5 పౌనులకట్ట 29-2-0: 100 నెం వయసీదు స్టాకులేదు. డిటో యితర రకాలు స్టాకులేదు.

నూనె పిల్టరు! నూనె పిల్టరు!! నూనె పిల్టరు!!!



ఏనూనె అయినా 12 గంటలలో 250 డబ్బాలు శుభ్రంచేయవచ్చును. దానికి కావలసిన పంపు, కార్కు, ఫిల్టరుగుడ్డ మొదలైన సామానులన్ని సప్లయిచేయబడును. పనిచేయించటానికి 2 హెచ్. పి. చాలును. వివరాలకు వ్రాసి తెలిసికొనుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. 1 a (2-91)

ఇటలీ రంగంలో మిత్రబల వ్యూహం

లండను, ఏప్రిలు 9:

అంజియోరంగంలో జర్మనులు రేడియో కంట్రోల్‌గల టాంకుప్రయోగం చేసి సక్రవారంనాడు దెబ్బతీశారుగాని విఫలమనోరథులైరి.

యుగోస్లావియాలో టిటోసైన్యములకు సహాయంగా మిత్రరాజ్యవిమానాలు ఇటలీరంగంనుండి వెళ్లి దాడులు జరుపుతున్నవి.

ఇటలీలో అన్ని రంగములలో వాతావరణం మిలిటరీచర్యలకు చాలా అనుకూలంగా వున్నది.

కస్సీనోలో సంచలనం లేదు. మిగతా అన్నితావులూ గస్తీపక సంఘర్షణలు, ఫిరంగికాల్పులు జరుగుచున్నవి.

డాల్మాటియాకోస్తాలో శత్రువశమైవున్న బాల్‌హోర్బర్‌పై మిత్రబలములు దాడి జరుపుతున్నవి. ఆతీరంలో ఒక చిన్న శత్రుసాకను మిత్రసాకాబలములు వశపఱచుకున్నవి.

ఒక శత్రుమందుగుండుసామగ్రి డిపోకు పంచమ సైన్యరంగంలో నిప్పంటించబడినది. శత్రువుకు దీనివల్ల చాలానష్టం కలిగింది.

రోమ్‌నగరంలోకి ఉత్తరంనుండీ, దక్షిణంనుండీ వెళ్లే త్రోవలపైన మిత్రరాజ్య వైమానికులు విధ్వంసకచర్యలు జరిపినారు.

ఉత్తర ఇటలీ రెండుకోస్తాలలో మిత్రబలములు దిగుతవని జర్మను వైమానికాధిపతి మార్షల్ కెసర్లింగ్ గంటగంటకు ఎదురుచూస్తున్నాడని జర్మను రేడియోలో చెల్లడిచేశారు. ఇటలీలోని రెండురంగములలోనూ పరిస్థితి తమకే అనుకూలించినట్లు జర్మనులు ప్రకటించుకుంటున్నారు. కెనడా జలసంధిపద్ద ఏడ్రియాటిక్ పైభాగం సమాహంలోనూ మిత్రబలములు దిగవచ్చునని జర్మనులు ఊహిస్తున్నందువల్ల ఆ తావులలో సంరక్షణ స్థావరములను సైనికబృంద కేంద్రీకరణాన్ని శత్రువు ఏర్పాటుచేస్తున్నట్లుకూడా రేడియో ప్రకటనలో తెలియజేశారు.

తమ లక్ష్యములను స్పష్టంగా గుర్తించుకునేందుకు మొదట కొన్ని ధూమయంత్రములను పడవేసి పొగలు లేవగానే ఆ స్థలమును మిత్రరాజ్య వైమానికులు గమనంలో వుంటున్నారని జర్మనీ యుద్ధవిలేఖరి ప్రకటించాడు. మిత్రవైమానికులు ఇటువంటి ధూమయంత్ర ప్రయోగం చేయడం ఇదే ప్రథమం అని కూడా చెప్పాడు.

అయిదువేల హంగేరియనులు టిటోపక్షం చేరారు

స్టాక్‌హోం, ఏప్రిల్ 8:

అయిదువేల హంగేరియనులు ఒక దళమునకు కావలసిన ఆయుధ సామగ్రి యితర సప్లయిలతో సహా మార్షలు టిటోపక్షమును చేరారు. ఒక స్లావేనులదళము కూడా టిటో సేనలతో చేరెను. రాయిటర్.

రష్యా షరతులు ఫిన్లండు అంగీకరించదు

స్వీడెన్ పత్రికారచయిత అభిప్రాయం

న్యూయార్కు, ఏప్రిలు 7:

ఫిన్లాండుకు రష్యా తెలియజేసిన యుద్ధవిరామషరతులు సమాధానానికి అత్యంతసుముఖులుగా నుండేవారినికూడా తృప్తిపరచునవిగా లేకున్నందున ఆ షరతులను వారు అంగీకరించుట దుష్సాధ్యమని యిటీవల ఫిన్లాండునుండి స్టాక్‌హోము తిరిగివచ్చిన డాగెన్సు నిహెటరు పత్రికావిలేఖరి అభిప్రాయం దెలిపెను.

(రాయిటరు.)

'బంగారం అమ్మకం బ్రిటనుకు లాభించడంలేదు'

ఒక ఆంగ్లపత్రికా రచయిత ప్రకటన

లండను, ఏప్రిలు 8:

"దక్షిణాఫ్రికా బంగారాన్ని ఇండియాలో అమ్మి బ్రిటను చాలా లాభం పొందుతున్నట్లు కనుపించవచ్చునుగాని వాస్తవంగా అది పట్టి భ్రమ" అని 'న్యూస్ క్రానికల్' సిటీ ఎడిటర్ ఆస్కార్ హాబ్సను వ్రాస్తున్నాడు.

హాబ్సను ఈ అమ్మకం వివరాలను గురించి ఇట్లు వ్రాసెను: "బంగారాన్ని పెద్ద పెద్ద మూటలను ఒకే సారి బ్రిటను ముందుగనే కొనివేసి దరిమిలాను అమ్ముకుంటున్నది. అంతేగాక ఇండియాలో బంగారం అమ్మకంవల్ల వచ్చే రూపాయలను తిరిగి ఇండియాలో బ్రిటన్ కొనుగోలుచేసే యుద్ధసంబంధసామగ్రికిరుకు వినియోగమవుతున్నది.

"ఇండియాలో అమ్మకంవల్ల వచ్చే విపరీతలాభంలో తనకు భాగం ఎంగుకివ్వరాదని దక్షిణాఫ్రికాలో ఆందోళన కొంత కలిగింది. దక్షిణాఫ్రికా ఔన్సు బంగారాన్ని ఎనిమిదిగినీలకు (ఎనిమిదిపౌన్లు 8 షిల్లింగులకు) విక్రయించింది. బ్రిటన్ దానిని ఇండియాలో 16 పౌనులకు అమ్ముతున్నది. ఇండియాలో వ్యాపారం బ్లాక్ మార్కెట్ (రొంగనిల్వల) వ్యవహారం గనక అందులో దక్షిణాఫ్రికా పాల్గొనదని జనరల్ స్మట్స్ ప్రకటించెను.

"నిజపరిస్థితులను పరికించితే, దక్షిణాఫ్రికాఫిర్యాదుకు ఆధారం లేదు.

"బంగారంధర ఎక్కువైన కొలదీ, బ్రిటన్ కొనుగోలు చేయవలసిన వాటి ఖరీదుకూడా హెచ్చిపోయినది. అందుచేత ఇండియాలో బంగారం అమ్మి బ్రిటను పొందే విపరీతలాభాలమాట పట్టిభ్రమ.

తుంగభద్రా ప్రాజెక్టును వెంటనేప్రారంభించాలి

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ తీర్మానం

చావలి నాగేశ్వరరావుగారి ప్రసంగముల నిరసన

గుంటూరు, ఏప్రిలు 9:

ఆంధ్ర మహాసభ స్థాయిసంఘం యీదినం మధ్యాహ్నము 3-30 గంటలకు స్థానిక పురమందిరమునందు విజయూగారి అధ్యక్షతను సమావేశమాయెను. సభ్యులలో 49 మంది హాజరైరి. మొట్టమొదట సభికారు శ్రీ॥ శే॥ వి. రామదాసుపంతులు - వల్లంకి కృష్ణమూర్తి భూపతిరాజు వెంకటపతిరాజు శ్రీమతి కస్తూరిబాయి గాంధీగార్ల మరణములకు విచారము తెలిపుచూ వారికుటుంబములకు సానుభూతిని తెలియజేసిరి.

పిమ్మట శ్రీ చావలి నాగేశ్వరరావుగారు యిటీవల ఆంధ్రదేశమున కొన్ని ప్రాంతములలో పర్యటన మొనర్చుచూ ఆంధ్ర మహాసభాధ్యక్షుని గురించి నిందాపూర్వకముగా గావించిన ఉపన్యాసములను ఖండించి నాగేశ్వరరావుగారు కార్యసంఘమున సభ్యుడుగా నుండి కార్యసంఘపు సమష్టి బాధ్యతా నియమమునకు విరుద్ధముగా గట్టి ప్రసంగం గావించినందుకు సంజాయిషీ నడగుచూ కార్యసంఘంవారు గావించిన తీర్మానమును సభవారు ఆమోదించిరి. ఈ తీర్మానముపై ఏ విధమగు చర్చ జరుగలేదు. ఇరువురు సభ్యులు మాత్రమే ప్రతికూలముగా ఓటుచేసిరి.

ఈ రాష్ట్రమున యితర యిర్రిగేషను వర్కులను ప్రారంభించుటకు పూర్వం వెంటనే తుంగభద్రా ప్రాజెక్టును ప్రారంభించి పూర్తి చేయవలెనని ప్రభుత్వమును కోరుచూ మరియొక తీర్మానం గావింపబడెను.

తరుచు క్షామములకు గురియగుచున్న ప్రాంతములలో క్షామనివారణకు గానుకుముద్వతి పెన్నార్ గండికోట ప్రాజెక్టులను అటితరప్రాజెక్టులను వెంటనే ప్రారంభింపవలెనని ప్రభుత్వంవారిని కోరుచూ సభవారు తీర్మానించిరి.

ప్రస్తుతం మదరాసులోనున్న కమిస్ట్రీ శాఖనుజూను నెలలో గుంటూరునకు తరిగి మార్చవలసినదని ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులను కోరుచూ మరియొక తీర్మానం గావింపబడెను.

ఆంధ్ర చరిత్ర విజ్ఞాన సంస్కృతులను గురించి పరిశోధనలను సాగించుటకు ప్రత్యేక శాఖను ప్రారంభింపవలసినదని కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయమువారిని కోరిరి. స్వ. వి.

గుంటూరు- ఏప్రిల్ 10 నిన్న రాత్రి 8-20 ఘంటలకు సర్ విజయగారు గుంటూరుకు విచ్చేసారు వారికి గుంటూరు పౌరులు అఖండ్ స్వాగతమిచ్చారు. బళ్లారినుండివచ్చిన గూదూరు. తిమ్మప్పశెట్టి ప్రతాపగిరి వెంకటసుబ్బరావు రాజగోపాలశెట్టి అనంతపురంనుండివచ్చిన కల్లూరుసుబ్బరావుగారికి స్వాగతమిచ్చారు.

ఈదినము కార్యనిర్వాహక సభకు స్థాయిసంఘమునకు వచ్చినవారు.

సుమ్మశిదల సుబ్బరావు. డా॥ మారేమండ రామరావు. నరసింహదేవర సత్యనారాయణ. బి. హరిసర్వోత్తమరావు. వి. వి. పున్నయ్యశాస్త్రి. నిశ్శంకరరావు రత్తయ్య. కల్లూరు సుబ్బారావు, అమృతలూరు కుమారరాజా వుయ్యూరు, చుండూరు వెంకటరెడ్డి, కోదూరి లక్ష్మీపతి, తెన్నేటి సత్యనారాయణ, ప్రతాపగిరి వెంకటసుబ్బారావు, కొండా వెంకటప్పయ్య పంతులు, తదితరులు హాజరయ్యారు.

ధర్మవరమునుండి వచ్చిన కొండా వెంకటప్పయ్య పంతులుగారు హాజరయ్యారు.

బెల్జియం మీద ప్రథమదాడి

బెల్జియములో హసెలేటు అను రైల్వే కేంద్రముమీద మిత్ర విమానాలు నేడు ప్రథమ పర్యాయము దాడి జరిపెను. కాలైడ్ విమానాశ్రయంమీద కూడా బాంబులు పడవేసెను. మొత్తంమీద 200 విమానాలు యీ కార్యములో పాల్గొనెను. శత్రు లక్ష్యములకు చాలానష్టం కలిగెను. రాయిటర్.

బొంబయి ధరలు

బొంబయి, ఏప్రిల్ 8:—

	వేలిమద్యాహ్నం
ఖరీలా ప్రత్తి	441-4
లాలై	452-0
పెప్టెంబరు	457-0
పెండి హాజరు	135 6
,, వెలెల్మెంటుబటువాడా	133-10
బంగారు హాజరు	75-8
,, వెలెల్మెంటుబటువాడా	75 8
పవరము	51-12

అశోకా అమ్లోవోర్ ఆయిల్
కురులనువెంబి మెదడునుచల్లగామండును
విజయాకెమికల్ వర్క్సు

నాన్‌కో
రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.
మీ టైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

శాస్త్రీయమైన ఔషధములు.
శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిగుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు.
ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 80 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

గ్యారంటీ చికిత్స
రెడ్డి అండ్ కో.,
గోపాలపురం, తూ॥ గోదావరి.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతావజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డు నెం. 61228 రు
రిజిస్టర్డు నెం. 61228 రు
కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 చేపరిసైజు కమలం 1-కి రు. 1-4-0
కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేపరిసైజు
కమలం 1-కిరు. 1-4 కమలం 1-కి రు. 1
రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు పట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

సాధనఔషధాలయము, ఢక్కా
సాహిత్యోపాధ్యాయ, కవిరాజ రజనికాంత విశ్వాస్, యం. ఎ. యం. ఇ., కవి భూషణ్, వైద్యశాస్త్ర రిజిస్టర్డు నెం. 6001
(బెంగాల్ గవర్నమెంటు రిజిస్టర్డు ప్రాక్టీషనర్)
పర్యటన కార్యక్రమము
సంప్రదించు వేళలు: ఉ॥ గం. 8-30 నుంచి గం. 11-30 వరకు
మ॥ గం. 4 నుంచి సా॥ గం. 6 ల వరకు.

12-4-44 / 13-4-44	విజయనగరం	యూనియన్ డ్రగ్ హౌస్, మెయిన్ బజార్.
14-4-44 / 15-4-44	విశాఖపట్టణం	ది ప్రిమియర్ ఫార్మసీ, మెయిన్ రోడ్డు.
17-4-44 / 18-4-44	కాకినాడ	హెల్తు అండ్ కంపెనీ, కాలేజి స్ట్రీట్.
20-4-44 / 21-4-44	రాజమహేంద్రవరము	డ్రగ్ హౌస్, పోర్టురోడ్.
22-4-44	ఏలూరు	శ్రీ కుసుమహరనాథ మెడికల్ హాల్.
24-4-44 / 25-4-44	గుడివాడ	గుడివాడ మెడికల్ స్టోర్సు.
26-4-44 / 27-4-44	బందరు	ఆనంద ఫార్మసీ
28-4-44 / 29-4-44	బెజవాడ	వెంకటరమణ మెడికల్ హాల్, పార్కురోడ్డు.

మదరాసురాష్ట్రము, స్వదేశ సంస్థానములకు నాలో ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు,
రేవల్లె, (గుంటూరు జిల్లా).
మదరాసురాజధాని అంతటనూ సబ్ ఏజంట్లు కావలెను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.